తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ మంగళవారం 09-04-2024 పేజీల్-12

## సిఎం రేవంత్‌కు తప్పిన ముప్పు

### కాన్వాయ్‌లో పేలిన టైరు



హైదరాబాద్,ఏప్రిల్8: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రమాదం తప్పింది. రేవంత్ కాన్వాయ్‌లోని ల్యాండ్ క్రూజర్ కారు టైర్ పంక్చర్ అయి ఒక్కసారిగా పేలింది. దీంతో కారు సడెన్‌గా ఆగిపోయింది. హైదరాబాద్ నుంచి కొడంగల్ వెళ్లే సమయంలో వికారాబాద్ జిల్లా మన్నెగూడా వద్ద ఈ ఘటన జరిగింది. టైర్ పేలడంతో

మిగతా 2లో..

# నిప్పులు కురిపిస్తున్న సూరీడు..

ఎండలు మండిపోతున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. 43 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదవుతుంది. ముఖ్యంగా పారిశ్రామిక ప్రాంతం సింగరేణి అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. వడ దెబ్బ బాధితులు పెరుగుతున్నారు. చిన్నారులు, వృద్ధులు తట్టుకోలేకపోతున్నారు. ఇప్పుడే వడగాలుల తీవ్రత పెరుగుతుంది. దీంతో జనం ఇబ్బంది పడుతున్నారు. అదే విధంగా పెరిగిన ఎండల కారణంగా.. వ్యవసాయ పనులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎండలు దంచికొడుతున్నాయి. 20 రోజుల నుంచి బయటకు రావాలంటే జనం భయపడుతున్నారు. ఉదయం 7 గంటల నుంచే.. భానుడు తన ప్రతాపం చూపుతున్నాడు. ముఖ్యంగా వడగాలులు తీవ్ర ఇబ్బంది పెడుతున్నాయి. పది నిమిషాలు బయటకు వస్తే.. అస్వస్థతకు గురవుతున్నారు. వడ దెబ్బతో మంచం పడుతున్నారు.

### భగభగ మండుతున్న ఎండలు

### ఉదయం 9 గంటలకే ఎండవేడి

### తెలుగురాష్ట్రాల్లో అల్లాడుతున్న జనం

హైదరాబాద్,ఏప్రిల్8: సూరీడు నిప్పులు కురిపిస్తున్నట్టే ఉంది తెలుగురాష్ట్రాల్లో పరిస్థితి. భగభగ మండుతున్న ఎండలు మాడు మంటెక్కిస్తున్నాయి. ఉదయం 9 గంటలకే సూరీడు నిప్పులు చిమ్ముతుండటంతో జనం అల్లాడుతున్నారు. చాలాచోట్ల 40 డిగ్రీల టెంపరేచర్లు దాటిపోతున్నాయి. మ-రోవైపు వేడిగాలులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. బయటకు వెళ్లాలంటేనే జనం జంకుతున్నారు. ఉదయం ఎండ తీవ్రతతో వేర్వేరు పనులపై వెళ్లే వాళ్లంతా ఇబ్బంది పడుతున్నారు. మధ్యాహ్నం 12 గంటలు దాటితే ప్రధాన రహదారులు, కూడళ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. జాతీయ రహదారి సైతం వాహనాలు రాకపోకలు లేక ఖాళీగా కనిపిస్తున్నాయి. ( గామీణ ప్రాంతాల్లో ఉక్కపోతతో వృద్ధులు, చిన్నారులు అవస్థలు పడుతున్నారు. సాధారణంగా ఏప్రిల్‌లో 40 డిగ్రీలలోపే ఉష్ణోగ్రతలు నమోదవుతుంటాయి. కానీ ఇప్పుడు 40 డిగ్రీల టెంపరేచర్లు క్రాస్ అవుతున్నాయి. మే నెల అప్పుడే వచ్చేసిందా అన్నట్టుగా సూరీడు నిప్పులు చిమ్ముతున్నాడు. ఇప్పుడే ఎండ మంట ఇలా ఉంటే.. మేలో సిట్యువేషన్ ఏంటి? రోకలి బండలు పగలడం ఖాయమేనా అన్న అనుమానాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎండే కదా అని అశ్రద్ధ చేస్తే వడదెబ్బ బారినపడటం ఖాయం. బయటకెళ్లే సమయంలో గొడుగు, టోపీ లాంటివి రక్షణగా తీసుకెళ్లాలి. వీలైనంత వరకు తెలుపు రంగు దుస్తులు ధరిస్తే ఎండ బారి నుంచి కాపాడుకోవచ్చు. వేడి నుంచి ఉపశమనం పొందేందుకు సమీపంలో ఉండే దుకాణాల దగ్గరకు వెళ్లి చల్లదనం ఎక్కువగా ఉండే శీతల పానీయం తాగేందుకు ప్రయత్నించకూడదు. ఎక్కువ చల్లదనం ఉండే పానీయం తాగే సమయంలో శరీర ఉష్ణోగ్రతలో తేడా వచ్చి ఇబ్బందికి గురయ్యే అవకాశం ఉంటుంది.



## రాష్ట్రంలో ఆర్‌బీ టాక్స్ నడుస్తోంది

### బీజేపీపక్షనేత ఏలేటి మహేశ్వరరెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్9: రాష్ట్రంలో ఆర్‌బీ టాక్స్ నడుస్తోందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై బీజేపీ శాసనసభ పక్షనేత ఏలేటి మహేశ్వరరెడ్డి ఘాటు వ్యాఖ్యలుచేశారు. ఆర్ . అంటే రాహుల్ , రేవంత్ రెడ్డి టాక్స్ . అంటే భట్టి విక్రమార్క

మిగతా 2లో..



## డబ్బుల తరలింపులో వెంకట్రామిరెడ్డి

### ఈసిని కలిసి ఫిర్యాదు చేసిన రఘునందన్

హైదరాబాద్,ఏప్రిల్9: మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట రామిరెడ్డిపై మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ఈడీకి ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ డీసీపీ రాధాకిషన్ రావు స్టేట్ మెంట్ ఆధారంగా వెంకటరామిరెడ్డిపై మనీ ల్యాండరింగ్ కేసు నమోదు చేయాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెల్లపూర్‌లో వెంకటరామిరెడ్డి నివాసం రాజపుష్ప నుంచి కోట్ల రూపాయలు ఎన్నికల కోసం వినియోగించారని ఫిర్యాదులో తెలిపారు. పోలీస్ ఎస్కార్ట్ వాహనాల్లో వెంకటరామిరెడ్డి ఈ డబ్బులు

మిగతా 2లో..

## ఈ ప్రభుత్వం ఎన్నాళ్ళు ఉంటుందో తెలియదు

**వచ్చేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే: హరీష్‌రావు**

**పొద్దుతిరుగుడు పంటకు మద్దతుధర కల్పించాలి**

**పూర్తిస్థాయిలో పంట కొనుగోలు చేయాలి**

**సిఎం రేవంత్‌కు ఎమ్మెల్యే హరీష్‌రావు లేఖ**

హైదరాబాద్,ఏప్రిల్9: కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని రోజులు ఉం టుందో తెలియదన్నారు. సోమవారం సిద్దిపేటలో జరిగిన మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఐదు సంవత్సరాలకు మించి అధికారంలో ఉన్న రాష్టాల్రు చాలా తక్కువ అని గుర్తు చేశారు. కొన్ని రాష్టాల్లో్ సెల్ఫ్ గోల్స్‌తో ఐదు సంవత్సరాల కంటే ముందే అధికారం కోల్పోయిందని చెప్పారు. తెలంగాణ మళ్లీ అధికారంలోకి వచ్చేది మేమేనని స్పష్టం చేశారు. హరీశ్ రావు వ్యాఖ్యలు రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారాయి. ఓ వైపు కాంగ్రెస్‌లోని సీనియర్ నేతలు, కొంత మంది మంత్రులు సీఎం రేవంత్ రెడ్డిపైతీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నట్లు తెలిసింది. ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డిని నమ్మడం లేదని ఆ పార్టీ నేతలే చెబుతున్నారు. అందుకు ప్రధాని మోదీని కలిసినప్పుడు సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉండటమే ఇందుకు నిదర్శనమని మిగతా 2లో..



# సిఎం రేవంత్‌కు తప్పిన ముప్పు

మొదటిపేజీ తరువాయి..

అందరూ భయంతో ఉలిక్కిపడ్డారు. వెంటనే వాహనాల నుంచి బయటకు వచ్చారు. కాన్వాయ్‌లో వెళ్తున్న నాయకులకు ఎలాంటి ప్రమాదం సంభవించకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం పేలిన టైర్లు రిపేర్ చేయడంతో మళ్లీ కొడంగల్‌కు బయలు దేరారు.గతేడాది మార్చిలోనూ రేవంత్‌రెడ్డి ప్రయాణిస్తున్న కాన్వాయ్‌లో ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రాజన్న సిరిసిల్ల జిల్లా రావుపేటలో రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్న కారు.. అతివేగంగా వెళ్తూ అదుపుతప్పి కాన్వాయ్‌లో ముందున్న కారును ఢీకొట్టింది. దీంతో వం- సగా ఆరు కార్లు ఒకదానికి ఒకటి గుద్దుకున్నాయి. అయితే ఎయిర్ బెలూన్లు తెరుచుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. మొత్తం ఏడు కార్లు ధ్వంసమ య్యాయి. కాగా సీఎం రేవంత్ సోమవారం కొండగల్‌కు చేరుకున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలతో లోక్ సభ ఎన్నికలపై సన్నాహక సమానేశం నిర్వహించారు. ఎన్నికల్లో అనుచరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశర చేశారు. తన సొంత నియోజకవర్గం కొడంగల్ మహబూబ్‌నగర్ పరిధిలోనే ఉండటంతో.. ప్రత్యేక దృష్టి చెప్పారు సీఎం.

# రాష్ట్రంలో ఆర్‌బీ ట్యాక్స్ నడుస్తోంది

మొదటిపేజీ తరువాయి..

ట్యాక్స్ అంటూ ఆయన కామెంట్స్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఒకరికి ఒకరు మాట్లాడుకునే ఆర్‌బీ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని అన్నారు. టోల్ గేట్‌లో వసూలు చేసినట్లుగా.. కాంట్రాక్టర్ల నుంచి ట్యాక్స్ వసూలు చేస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి రాగానే రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ నుంచి తప్పించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ చేస్తోందని, రైతుబంధు కూడా ఇవ్వకపోవడం అన్యాయమని మహేశ్వరరెడ్డి అన్నారు.13 వారాల్లో వారానికి వెయ్యి కోట్ల చొప్పున..13 వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చారన్నారు. మరో రూ. 4 వేల కోట్ల బాండ్ల ద్వారా అప్పులు తెచ్చారన్నారు. అడ్డగోలుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పులు చేస్తుందని మహేశ్వరరెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధుకు కేటాయించిన రూ.7 వేల కోట్లు.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే డైవర్ట్ చేశారు. ఆ డబ్బు ఏమైంది? ఎక్కడికి వెళ్లిందో సమాధానం చెప్పాలని బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. గతంలో రేవంత్ రెడ్డి ఎకరాకు 20 వేలు ఇవ్వాలని అడిగారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రుణాలపై బ్యాంకులు రైతులకు నోటీసులు ఇస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చింది. కేంద్రంలోనూ అలాగే అధికారంలోకి రావాలని కలలు కంటున్నదని తెలిపారు. అబద్దాలతో ఎక్కువ రోజులు పాలన సాగించలేరని స్పష్టం చేశారు.

# డబ్బుల తరలింపులో వెంకట్రామిరెడ్డి

మొదటిపేజీ తరువాయి..

తరలించారని ఆరోపించారు. రాధాకిషన్ రావు చెప్పిన కన్ఫెషన్ స్టేట్ మెంట్ ఆధారంగా వెంకటరామిరెడ్డి పై ఈడీ దర్యాప్తు చేయాలన్నారు. ఓటర్లకు డబ్బులు పంచినట్లు రాధా కిషన్ రావు రిమాండ్ రిపోర్ట్ లో చెప్పారని..దీని ఆధారంగా వెంకట రామిరెడ్డిపై మనీ ల్యాండరింగ్ కేసు నమోదు చేయాలని ఈడీకి ఫిర్యాదు చేశామన్నారు. మరో వైపు ఏప్రిల్ 8న వెంకటరామిరెడ్డిపై సిద్దిపేట త్రీ టౌన్ పీఎస్?లో ఎన్నికల నిబంధన ఉల్లంఘన కేసు కేసు నమోదైంది. సిద్దిపేటలో ఐకేపీ, ఈజీఎస్ ఉద్యోగులతో ఎన్నికల ప్రచారం నిర్వహించారని ఎంపీ అభ్యర్థితోపాటు మాజీ సుడా చైర్మన్ రవీందర్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. ఏప్రిల్ 7న సిద్దిపేట పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో కొందరు ప్రభుత్వ ఉ ద్యోగులతో వెంకటరామ్ రెడ్డి రహస్యంగా సమావేశమయ్యారు. దాదాపు అర్ధరాత్రి వరకు ఈ భేటీ సాగింది. విషయం తెలుసుకుని కాంగ్రెస్, బీజేపీ నాయకులు అక్కడికి వెళ్లారు. దీంతో వెంకటరామిరెడ్డి తో పాటు ఉద్యోగులు అక్కడి నుంచి పరారయ్యారు.

# ఈ ప్రభుత్వం ఎన్నాళ్ళు ఉంటుందో తెలియదు

మొదటిపేజీ తరువాయి..

ఉదహరిస్తున్నారు. అనిశ్చితికి మారు పేరైనా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలో ఉంటుందో.. ప్రభుత్వం ఎప్పుడు పడిపోతుందో తెలియక దినదిన గడం నూరేళ్ల ఆయుష్షు లాగా పాలన సాగిస్తున్నది. ఇలాంటి తరుణంలో హరీశ్ రావు వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. పొద్దుతిరుగుడు పంటకు మద్దతు ధర కల్పించి, ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. రైతులు పండించిన చివరి గింజ వరకు కనీస మద్దతు ధర అయిన రూ.6,760 చెల్లించి పొద్దు తిరుగుడు పంటను కొనుగోలు చేయాలన్నారు. కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చిన మేరకే కొనుగోలు చేసి, రాష్ట్ర ప్రభుత్వం తరుపున కొనుగోలు చేయాల్సిన వాటా గురించి మౌనంగా ఉండడం రైతులను అవమానించడమే అవుతుందని చెప్పారు. ఈ మేరుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. 'తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి మెదక్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలతో పాటు వివిధ ప్రాంతాల్లోని 20,829 ఎకరాల్లో ఈసారి రైతులు పొద్దు తిరుగుడు పువ్వు పంట పండించారు. ఈ పంటకు మార్కెట్లో కనీస మద్దతు ధర లభించడం లేదని నేను ఈ ఏడాది ఫిబ్రవరి 22న ప్రభుత్వానికి లేఖ రాశాను. దానికి స్పందించిన వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు మద్దతు ధర అయిన రూ.6,760 చెల్లించి పొద్దు తిరుగుడు పువ్వు పంటను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. దాని ప్రకారమే మార్కెట్లలో కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. అయితే రైతుల నుంచి వచ్చిన మొత్తం దిగుబడిని కొనుగోలు చేయకుండా, కేవలం కేంద్ర ప్రభుత్వం తన వాటాగా సేకరించాలనుకున్న మేరకే కొనుగోలు చేశారు. మిగతా పంటను ప్రస్తుతం కొనుగోలు చేయడం లేదు. దీంతో 75 శాతం పంటను రైతులు చాలా తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోవాల్సి వస్తున్నది. రాష్ట్రంలో 1,65,800 క్వింటాళ్ల పొద్దు తిరుగుడు పంట దిగుబడి వస్తుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం తన నిధులతో కేవలం 37,300 క్వింటాళ్లు మాత్రమే కొనడానికి అంగీకరించింది. మార్కెట్లలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో, వారు నిర్దేశిరచుకున్న లక్ష్యం ప్రకారం మాత్రమే సేకరణ జరిపారు. మొత్తం పంటలో కేవలం 25 శాతం మాత్రమే కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. మిగతా 75 శాతం పంటను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్నాళ్లూ రైతులు పండించిన చివరి గింజ వరకు మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు తెరిచి, పంటకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేసిన విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. ఈ సారి కూడా రైతులు పండించిన చివరి గింజ వరకు కనీస మద్దతు ధర అయిన రూ.6,760 చెల్లించి పొద్దు తిరుగుడు పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చిన మేరకే కొనుగోలు చేసి, రాష్ట్ర ప్రభుత్వం తరుఫున కొనుగోలు చేయాల్సిన వాటా గురించి మౌనంగా ఉండడం రైతులను అవమానిండమే అవుతుందని మీ దృష్టికి తెస్తున్నాను. ప్రభుత్వం ముందుకు వచ్చి కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు కేవలం నాలుగైదు వేలకే తమ పంట అమ్ముకుని నష్టపోవాల్సి వస్తున్నది. మీరే స్వయంగా జోక్యం చేసుకుని పొద్దు తిరుగుడు పువ్వు పంటను మొత్తం కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసి, రైతులు ఆదుకోవాలని కోరుతున్నాను.' అని లేఖలో పేర్కొన్నారు.

# దేశంలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా తుక్కుగూడ సంకల్పం...

## భారీ మెజారిటీతో ఎంపి రంజిత్ రెడ్డి గెలుపు ఖాయం: ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**పరిగి, ఏప్రిల్ 08 : (ప్రజా జ్యోతి)**

తుక్కుగూడ సంకల్పమే%ౌా% కాంగ్రెస్ పార్టీకి ఉక్కు సంకల్పంగా మారేలా కనిపిస్తోంది. అగ్రనేతలు ఇచ్చిన సందేశం కాంగ్రెస్ కార్యకర్తలకు రెట్టింపు



ఉత్సాహాన్నిస్తోంది. ఒక్కరు కాదు ఇద్దరు కాదు, ఏకంగా వేలాది మంది హస్తం సైనికులు చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు కోసం కంకణ బద్దులై పని చేస్తున్నారు. సోమవారం పరిగి పట్లణంలోని ఎ బి ఎస్ ఫంక్షన్ హాల్ లో పరిగి నియోజకవరం బూత్ కమిటీ సభ్యుల సమావేశం డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ టీ. రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశనికి ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఇటీవల తుక్కుగూడ సభ ఇచ్చిన ఉత్సాహం, ఊపుతో ఎమ్మెల్యేలు సైతం రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తున్నారు. అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రెవంత్ రెడ్డి ఇచ్చిన సందేశాన్ని గల్లీ గల్లికి తీసుకెళుతున్నారు. తాజాగా



పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సైతం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఇదే రకమైన పిలుపునిచ్చారు. బూత్ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి దాకా, గల్లీ నుంచి ఎంపీ పరిధి వరకు తుక్కుగుడ సందేశం వాడవాడలకూ వెళుతోంది. రంజిత్ రెడ్డి గెలుపు ఖాయంగా కనబడుతోంది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసిలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 11న జరిగే మహనీయుల జన్మదిన ఉత్సవ శోభాయాత్ర

**సిద్దిపేట ఏప్రిల్ 8( ప్రజాజ్యోతి)**

స్థానిక ప్రెస్ క్లబ్ లో పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కర్రోల్ల రవిబాబు



మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 11వ తేదీన పీడిత ప్రజల విముక్తి ప్రదాతలు అయిన మహాత్మ జ్యోతిరావుపూలే, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కాన్సిరాముల జన్మదిన ఉత్సవాలను పురస్కరించుకుని జరగబోయే సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మన దేశంలో మన తెలంగాణలో 90% ప్రజలు వేల సంవత్సరాలుగా కుల వ్యవస్థ కారణంగా అణచివేతకు, పీడనకు, వివక్షకు గురై విద్యకు, భూమికి, సంపదకు, రాజ్యాధికారానికి దూరమై దుర్భరంగా బ్రతుకుతూ తరతరాలుగా తమ జీవితాన్ని కోల్పోయారు అలాంటి ప్రజల బాధల నుండి విముక్తి కల్పించడానికి ఆ పీడిత సమాజం నుండే విముక్తి ప్రదాతలు జన్మించారు. వారే జ్యోతిరావుపూలే, డాక్టర్ అంబేద్కర్, సాహు మహారాజ్, కాన్సీరాము లు వీరి సామాజిక, రాజకీయ యుద్ధం వలెనే నేడు 90% మన బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు భారత రాజ్యాంగం ద్వారా మానవ హక్కుల పొంది బ్రతుకుతున్నారు. అందుకని మన బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు మన మహనీయుల పోరాట మార్గంలో నడిచి వారి ఆశయాలు ఫలించడానికి తెలంగాణలో మూడున్నర కోట్ల మంది మన ప్రజాబలగం ఒకటై రాజకీయ యుద్ధం చేయాలి రాజ్యాధికారాన్ని సాధించాలి అదే మనం మన మహనీయులకు అందించే ఘన నివాళి. అందులో భాగంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 11 వ తారీకు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి రోజున 500 మందితో శోభాయాత్ర మరియు భారీ సభను ఏర్పాటు చేయడం జరుగుతోంది దీనికి అన్ని వర్గాల ప్రజలు, మేధావులు విద్యావంతులు ప్రజాస్వామ్యవాదులు అందరూ భాగస్వాములు కావాల్సిందిగా మరియు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బోయిని సదన్ మహరాజ్,ప్రధాన కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షులు చందు, జిల్లా కార్యదర్శి డి. బి. రాజు, జిల్లా కమిటీ సభ్యులు జ్యోతి, పరమేశ్వరి, ప్రసన్న, అంజి, అనిల్,దీపక్ పాల్గొన్నారు.

### 9వ వార్డు ప్రజలు
## పడుతున్న సమస్యలు వెంటనే పరిష్కరించండి



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి):** మక్తల్ మున్సిపాలిటీలో 9వ వార్డులోని చర్చి వెనకాల కాలనీలో గత కొన్నేళ్లుగా కాలనీవాసులకు సరైన రోడ్డు మార్గము లేక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని తాము పడుతున్న సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు సోమవారం పురపాలక కార్యాలయంలో ఇన్ వార్డులో అధికారికి వినతిపత్రాన్ని అందించారు. అనంతరం మాట్లాడుతూ తొమ్మిదవ వార్డులో సమస్యలు చాలా ఉన్నాయని ముఖ్యంగా ఈ కాలనీవాసులకు వెళ్లడానికి సరైన రోడ్డు లేకపోవడం రోడ్డు మధ్యలో ముళ్ళ కంపలతో, మురుగునీటితో గుంతల మయంగా ఉందని మా కాలనీకి సిసి రోడ్ అలాగే డ్రైనేజీ కాలువలు మంజూరు చేయాలని కోరారు. రోడ్డు, డ్రైనేజీ మంజూరు అయ్యే వరకు తాత్కాలికంగా రోడ్డు మధ్యలోని చెట్లను తొలగించి మొరం మన్నుతో రోడ్డు ఏర్పాటు చేయాలని వారు పురపాలక కమిషనర్ కు వినతిపత్రం అందించినట్టు తెలిపారు. ఇదివరకు వార్డు కౌన్సిలర్ కు సమస్యను తెలియజేయగా వారు అధికారులకు ఫోన్ చేసి పిలిచి సమస్యను వివరిస్తానని చెప్పారు కానీ అధికారులు రాలేదని వాపోయారు. ఇకనైనా కాలనీవాసుల సమస్యలు అధికారులు పరిష్కరిస్తారని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పెయింటర్ రాజు, నవీన్, ఆనంద్ కుమార్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్..!
### - ముస్లిం సోదరులకు రంజాన్ సరుకులు పంపిణీ
### - కాంగ్రెస్ నాయకులు ఆవుల శివశంకర్



**నందిగామ, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):** పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు హిందూ ముస్లిం సోదరులకు మధ్య స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయని నందిగామ మండల పరిధిలోని చేగురు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆవుల శివశంకర్ అన్నారు. సోమవారం ఉపవాస దీక్షలు ఉన్న ముస్లిం సోదరులకు రంజాన్ తోపు అందజేశారు. పండ్లు ఖర్జూర బియ్యం వివిధ సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, శ్రీశైలం, నరేష్, రవి, మధు, మల్లేష్, దర్శన్, జాఫర్, పాషా, భారీ, ఖలీల్ పాషా, అక్బర్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

### షాబాద్ మండలం నగర్‌గూడలో ఫంక్షన్ హాల్‌లో సురేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన రంజాన్ ముబరక్ దావత్ ఈ ఇఫ్తర్ విందులో శ్రీ పామేన భీమ్ భరత్



**షాబాద్ ప్రజా జ్యోతి (08.04.2024)** ఈ కార్యక్రమంలో టీపీసీసి వైస్ ప్రెసిడెంట్ జనార్ధన్ రెడ్డి, సమన్వయ కమిటీ చైర్మన్ సత్య నారాయణ రెడ్డి, చేవెళ్ళ నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట రెడ్డి, షాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్,షాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసారం మాజీ సర్పంచ్ మంగలి చెన్నయ్య,షాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ పామేను నరసింహులు, చేవెళ్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చల్ల సంతోష్ రెడ్డి,ఎంపిటిసి చెన్నయ్య, ఎంపీటీసీ అశోక్, దండు రాహుల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాచన్ పల్లి రామ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలకృష్ణ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ నరేందర్ , వేణుగోపాల్,రాజేందర్ రెడ్డి, కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి భార్గవ్ రామ్, మాజీ సర్పంచ్ యాదగిరి, సత్యనారాయణ, ఆంజనేయులు, అత్తరు పాస,మద్దూర్ సర్పంచ్ నరేందర్ రెడ్డి, అంతారం మాజీ సర్పంచ్ బుచ్చయ్య,బోడంపాడు మాజీ సర్పంచ్ చెన్నయ్య, నవీన్, నరేందర్, శంషుద్దీన్, మన్మర్రి అంజయ్య, నర్సింలు,షాబాద్ మండల నాయకులు సీనియర్ నాయకులు సర్పంచులు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా అంగన్వాడి సెంటర్‌లో ప్రీస్కూల్ డే వేడుకలు




**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి):** ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడి సెంటర్ లో ఘనంగా ప్రీస్కూల్ డే వేడుకలను జరుపుకున్నారు. సోమవారం నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలోని 4 వార్డు మారుతి నగర్ కాలనీలో ఉన్న 10వ అంగన్వాడి సెంటర్లో ప్రీస్కూల్ డే వేడుకల సందర్భంగా 2,3 సంవత్సరాల చిన్నారి పిల్లలు చక్కటి వస్త్రాలు ధరించి వచ్చిరాని మాటలతో పద్యాలను చెపుతూ అందరిని ఆకట్టుకున్నారు. ఇట్టి ప్రీస్కూల్ డే వేడుకల్లో పాల్గొన్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ మాట్లాడుతూ తెలిసి తెలియని చేష్టలతో చిన్నారి పిల్లలు తమకు వచ్చిన విధంగా పద్యాలు చెబుతూ సంస్కృతిక కార్యక్రమాలలో పిల్లలు చాలా చక్కగా డాన్సులు చేస్తున్నది చూస్తే ఆనందంగా ఉందన్నారు. ప్రైవేటు బడులకు దీటుగా అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడీ టీచర్స్ ఎంతో కష్టపడి ఇట్టి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు వనజ,అంగన్వాడి టీచర్ ఏ.శ్రీలత, ఆయా రేణుక, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్లు నిబద్ధతతో విధులు నిర్వహించాలి
### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### - మద్దూర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్08:** సమయపాలన పాటిస్తూ నిబద్ధతతో విధులు నిర్వహించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.సోమవారం ఆయన నారాయణపేట జిల్లాలోని మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్లు, ఏ ఎన్ ఎం లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. మద్దూరు మండల పరిధిలో గర్భిణీలను ప్రసవం కోసం నారాయణపేట జిల్లా ఆసుపత్రికి ఎవరు తీసుకు వెళ్లడం లేదని, ఈ విషయం ఆదివారం తాను జిల్లా ఆసుపత్రి ని తనిఖీ చేసిన సమయంలో స్వయంగా మద్దూరు మండలానికి చెందిన వాళ్ళే తనకు చెప్పారని కలెక్టర్ తెలిపారు. అసలు ఇక్కడ ఏ ఎన్ ఎం లు, అశా కార్యకర్తలు పని చేస్తున్నారా అని ప్రశ్నించారు. మద్దూరు పరిధిలోని మొత్తం 11 సబ్ సెంటర్లలో మార్చి, ఏప్రిల్ నెలలో ఎంతమంది గర్భిణీలను ప్రసవం కోసం జిల్లా ఆసుపత్రి కి పంపించారని అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలో ఎన్ని డెలివరీ లు అయ్యాయని, ఎందుకు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని సంబంధిత ఏఎన్ఎం ను ప్రశ్నించారు. గర్భిణీలకు వైద్య పరీక్షల కోసం 102 వాహనం అందుబాటులో ఉంటుందా అని, ఏమైనా ఇబ్బందులు ఉంటే చెప్పాలని ఏ ఎన్ ఎం లను అడిగారు.ప్రతి నెలలో ఎన్ని కాన్పులు జరుగుతున్నాయి ?.. గర్భిణీలను కాన్పుల కోసం ఏ ఆసుపత్రి కి పంపిస్తున్నారని ప్రశ్నించారు. హై రిస్క్ కేసుల విషయంలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. మద్దూరు పరిధిలోని గర్భిణీలకు రక్త హీనత లోపం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఐరన్ మాత్రల పంపిణీ గురించి ఆరా తీశారు. గర్భిణీల నమోదు తో పాటు కాన్పు జరిగే వరకు వారికి ప్రభుత్వ పరంగా అందించిన వైద్య సేవల వివరాలన్నీ రికార్డులో ఉండాలన్నారు.దుప్పట్ ఘాట్ , గోకుల్ నగర్ ,పల్లెర్ల, పెదిరిపాడు గ్రామాలకు సంబంధించి గత నెల ఎన్ని డెలివరీ లు అయ్యాయని, ఈ నెలలో ఎన్ని ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఇమినైజేషన్ వంద శాతం పూర్తి చేయాలన్నారు.వైద్య సేవల పరంగా అనుకున్నంత పని జరగడంలేదని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. కొందరు ఉదయం ఆలస్యంగా వచ్చి మధ్యాహ్నానికే ఇళ్లకు వెళ్ళిపోతున్నారన్నారని, ఈ విషయం ఎవరికీ తెలియదని, తమను ఎవరూ ఏమీ అనడం లేదని అనుకుంటే చర్యలు తప్పవని హెచ్చరి%శీ%చారు. ఏఎన్ ఎం ల పనితీరును క్షేత్రస్థాయిలో సూపర్ వైజర్లు పర్యవేక్షించాలన్నారు.గ్రామాల వారీగా ఏ ఎన్ సీ, ఎన్ సి డి నమోదు ను అడిగి తెలుసుకున్నారు. ఎన్ సి డి కార్యక్రమంలో ఏఏ టెస్టులు చేస్తున్నారని, ఎన్ సి డి ఎంత వరకు వచ్చిందన్నారు. ఎన్ సి డి లో బి.పి. షుగర్ టెస్టులు చేసిన తర్వాత పేషంట్ల ట్రీట్మెంట్ బుక్ లో అన్ని వివరాలను నమోదు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, సూపర్ వైజర్లు, ఏఎన్ఎంలు, ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ మద్దూరు మండల కేంద్రంలోని రైస్ మిల్లు ను తనిఖీ చేసి సి ఎం ఆర్ డెలివరీ పై ఆరా తీశారు.

## వైభవంగా శ్రీ నాగేశ్వరస్వామి ఆలయంలో పూజలు



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి):** ఉగాది అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలో మారుతి నగర్ లో కొలువైన అతి పురాతనమైన శ్రీ నాగేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారికి అమావాస్య పూజ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. భోళా శంకరుడైన శ్రీ నాగేశ్వరస్వామికి,అదేవిధంగా ఆలయంలో ఉత్తర ద్వారంలో ఉన్న జనార్ధన స్వామి వారికి ఆలయ పూజారులు తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేక అభిషేకాలతో పాటు అలంకరణ చేసి శోభయామానంగా పూజలు నిర్వహించడం జరిగింది. అమావాస్య సందర్భంగా శ్రీ నాగేశ్వరస్వామి,జనార్ధన స్వామి (మహావిష్ణు) వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుండి ఆలయానికి పోటెత్తారు. ప్రతి అమావాస్యకు దాతల సహకారంతో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఈసారి టీచర్ బోన్పాటి లావణ్య రవీందర్ దంపతులతో సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టీచర్ బోన్పాటి లావణ్య రవీందర్ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు స్వామివారిని దర్శనం చేసుకొని అన్న తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి అమావాస్యకు నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి దాతలు కాదల్చిన వారు ముందుగానే ఆలయ కమిటీ సభ్యులకు సమాచారం అందించి వారి పేర్లను నమోదు చేసుకోవాలని కమిటీ సభ్యులు కోరారు. పురాతనమైన ఆలయాలను అభివృద్ధిలో ముందుకు తీసుకొచ్చేందుకు తమవంతుగా ఆలయానికి సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, యువకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి: ఎస్పై అబ్దుల్ ఖాదర్



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి):** పార్లమెంటు ఎలక్షన్లో ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్సై ఎండి అబ్దుల్ ఖాదర్ తెలిపారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా సోమవారం సాయంత్రం మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యత్మక గ్రామాలైన ఉజ్జెల్లి, భైరంపల్లి గ్రామాలలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (ఐటిబిపి) కవాతు నిర్వహించడం జరిగింది అని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా మగానూర్ ఎస్సై ఎండి అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు, ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజలంతా నచ్చిన వ్యక్తికి ఓటు వేసేలా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూస్తామని ఎస్సై తెలిపారు. ప్రజలకు ఎన్నికల పట్ల ఆభద్రత భవం లేకుండా భరోసా కల్పిస్తామని ఎస్సై గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు, తది తరులు పాల్గొన్నారు.

# భానుడి ప్రతాపానికి వాటర్ బెల్‌తో చెక్



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని ఊట్కూర్ మండలం చిన్నపొర్ల గ్రామంలోని ఉన్నత పాఠశాలలో వాటర్ బెల్ (నీటి గంట) కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. వేసవి ప్రతాపాన్ని దృష్టిలో ఉంచుకొని పిల్లలు వేసవి ప్రతాపానికి తట్టుకునే విధంగా తప్పకుండా ప్రతి గంటకు ఒకసారి నీళ్లు తాగడం వల్ల ఎంతో ఉపయోగ ఉంటుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఇది పాఠశాలకు వచ్చిన సమయంలోనే కాకుండా ఇంటి దగ్గర కూడా కొనసాగించాలని కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించి వారితో కూడా అమలు చేయాలని కోరారు. మట్టి కుండలో నీళ్ల తాగాలని నిమ్మరసం, మజ్జిగ, పెరుగు తీసుకోవాలని వేసవికి సంబంధించిన పూర్తి జాగ్రత్తలు తీసుకోకపోతే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు. ముందు జాగ్రత్తలు పాటించడం వల్ల అన్ని రకాల సురక్షితమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు రాయల్ హన్నా, ఉపాధ్యాయులు నరసింహ, భాస్కర్ డిఆర్పి శ్రీకాంత్ మిగతా ఉపాధ్యాయ బృందం లక్ష్మణ్, శవంత, రఘు, జ్యోతి, రేవతి,వాణి తదితరులు పాల్గొన్నారు.

# 'రంజాన్' పేద ముస్లిం జీవితంలో సంతోషం నింపాలి

– పిట్టల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత



**మౌలాలి, ఏప్రిల్ 8, (ప్రజాజ్యోతి):** రంజాన్ పండుగ ప్రతి ఒక్క పేద ముస్లిం జీవితంలో మరింత సంతోషం నింపాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పిట్టల నాగరాజు ఆకాంక్షించారు. రంజాన్ పండుగను పురస్కరించు చుకుని సోమవారం ఆయన తన స్వంత డబ్బులతో వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ ప్రధాన రహదారిపై వందలాది మంది పేద ముస్లిం లకు సేమియా, ఖాజు, పిస్తా, బాదం, అంజూర్, పాల ప్యాకెట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్యాగం, దయ, సానుభూ తి,దానగుణాలను నేర్పేదే పవిత్ర రంజాన్ మాసం అన్నారు. రంజాన్ మాసం ఉపవాసంతో ఉంటే సాటి మానవుడి ఆకలి విలువ, పేదరికం అంటే ఏమిటో తెలుస్తోందన్నారు. మంచి తనం, సంస్కారం అలవ డుతుందన్నారు.మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనై జేషన్ ద్వారా మల్కాజిగి రి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావు అంద చేసిన సేవా కార్యక్రమాలు తమకు ఎంతగానో స్ఫూర్తి నిచ్చాయని తెలిపారు. హన్మంతన్న ఆదేశాల మేరకు రంజాన్ పండుగ పురస్కరించుకుని పేద ముస్లింలకు తన వంతు గా చిరుకానుక అందించి నట్లు ఆయన తెలిపారు. అల్లా దీవెనలతో ప్రజలం దరూ కలిసి మెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా ఆశీర్వాదాలు అందాలని కోరుతూ,ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ధరణీ కుమార్,పీఎన్ ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్‌లో 'పద్దన్న' విజయం ఖాయం

– మహ్మద్ ఉస్మాన్



**మౌలాలి, ఏప్రిల్ 8, (ప్రజా జ్యోతి):** తెలంగాణ ఉద్యమ నేత, సికింద్రాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్ విజయం సాధించడం ఖాయమని బీఆర్ఎస్ సీనియర్ నేత ,తెలంగాణ ఉద్యమకారుడు మహ్మద్ ఉస్మాన్ ధీమా వ్యక్తం చేశారు.ఈ మేరకు సోమ వారం ఆయన మౌలాలికి చెందిన బీఆర్ఎస్ నాయ కులతో ర్యాలీగా తరలి వెళ్లి మాజీమంత్రి 'పద్మారావుగౌడ్' ను కలిసి పూలబొకే, శాలువతో ఘనంగా సత్కరించి జన్మ దిన శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ సందర్భం గా ఉస్మాన్ మాట్లాడు తూ.. తన రాజకీయ గురువు పద్మారావు గౌడ్ అని, తెలంగాణ ఉద్యమ కాలంలో ప్రత్యేక తెలంగా ణ రాష్ట్ర సాధన కోసం ఆయనతో కలిసి మెలిసి పని చేశానని ఆనాటి రోజులను గుర్తు చేసుకు న్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, మాజీ ముఖ్య మంత్రి 'కేసీఆర్' నాయక త్వమే రాష్ట్రానికి శరణ్య మన్నారు. ప్రజల్లో బీఆర్ ఎస్ పట్ల పూర్తి నమ్మకం ఉందని, అభివృద్ధి చేసి నందువల్లే నగరంలోని అత్యధిక అసెంబ్లీ నియో జకవర్గాలలో బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు మరో సారి గెలిచారన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల మాయమాటలను నమ్మి తాము మోసపోయామని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గం ఎన్నిక ల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ ఘన విజయం సాధించ డం ఖాయమని ఉస్మాన్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మౌలాలి డివిజన్ ఉపాధ్యక్షుడు సంతోష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు./

# సస్పెన్షన్ పై స్పందించిన కౌన్సిలర్లు



**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08(ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రమేష్ గౌడ్ పార్టీ నుండి కౌన్సిలర్లను ఆదివారం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. సస్పెన్షన్ వేటు అనంతరం మొదటిసారి స్పందించిన కౌన్సిలర్లు వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్లతో వ్యవహరించిన తీరుపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

**కౌన్సిలర్ల స్పందన**

టిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెన్షన్ కు గురైన ఐదవ వార్డు కౌన్సిలర్ ఎ. శాంతి రమేష్ నాయక్, 12వ వార్డు కౌన్సిలర్ అలివేలు గోపాల్, 27వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీదేవమ్మ, 28వ వార్డు కౌన్సిలర్ మంజుల గోపాల్ లు స్పందిస్తూ మాకు పార్టీ నుండి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి కారణాలు చెప్పకుండా మమ్మల్ని పార్టీ నుండి సస్పెండ్ చేశారని అన్నారు. ఎవరైతే నలుగురు కౌన్సిలర్లను సస్పెండ్ చేశారు వారే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ అవిశ్వాసానికి మొదటి సంతకం పెట్టారని, కాంగ్రెస్ పార్టీతో రహస్య ఒప్పందం చేసుకున్నది కూడా సస్పెండ్ చేసిన వారేనని అన్నారు. అవిశ్వాస తీర్మానానికి మున్సిపల్ నోటీసు అందటం వలన బిఆర్ఎస్ పార్టీ నుండి ఆరుగురు కౌన్సిలర్ లను మీటింగ్ హాజరవ్వామని, అందరినీ కాకుండా నలుగురిని మాత్రమే పార్టీ నుండి సస్పెండ్ చేయడం ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. పార్టీ నుండి ఎలాంటి విప్పు జారీ చేయనప్పుడు పార్టీ గుర్తుపై గెలిచిన కౌన్సిలర్లను కాకుండా ఇండిపెండెంట్ గా పోటీ చేసి గెలిచిన కౌన్సిలర్లను మాత్రమే సస్పెండ్ చేయడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి ఇతర పార్టీలకు వెళ్లిన జడ్పీ చైర్మన్, ఎంపీపీ, కౌన్సిలర్ లను సస్పెండ్ చేయకుండా మమ్మల్ని మాత్రమే సస్పెండ్ చేయడం దారుణమని ఈ విషయాలను పట్టణ ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఘోర ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ ఎందుకు మీరు మీ పదవులకు రాజీనామా చేయలేదని సస్పెండ్ కు గురైన కౌన్సిలర్లు ప్రశ్నించారు.

# ఆదిశిలా క్షేత్రంలో ఘనంగా అమావాస్య పూజలు



**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 08 :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం అమావాస్య సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం దినదినాభివృద్ధి చెందుతూ,భక్తులను అలరిస్తున్నది.ఉదయం దేవాలయంలో వాల్మీకి పూజారులు,అర్చకులు పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి భక్తులకు అందుబాటులో ఉండి సేవలందించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు రాయచూరు జిల్లా గదారం గ్రామ వాస్తవ్యులు అయిన గట్టు ఈరన్న దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.అలాగే రాత్రి శాంతినగర్ శివ శివాని టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది.

# జిల్లాలో తాగునీటి సమస్య పై ప్రత్యేక దృష్టి సారించాలి

– ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి శృతి ఓజా




గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 08 : జిల్లాలో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ సెక్రటరీ, ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి శృతి ఓజా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు,మున్సిపల్ కమిషనర్లు,ఎంపీఓ లతో నీటి సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని విధాలుగా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు.మిషన్ భగీరథ ద్వారా అన్ని జనవాసాలకు ప్రతిరోజు త్రాగునీరు సరఫరా అయ్యేలా అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలలో బోరు మోటర్లు, ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టాలన్నారు.మండల స్థాయి అధికారులు అందరూ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సంప్రదిస్తూ నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు.ఎక్కడైనా తాగునీటి సమస్య ఉన్నట్లు పత్రికలలో వార్తలు వస్తే అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో నీటి లభ్యత, తాగునీటి డిమాండ్,సప్లై తదితర వివరాలను మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు.పైప్ లైన్ లీకేజీలు ఎక్కడ ఉండొద్దని, ప్రభుత్వ బోర్లు,చేతి పంపులు అన్ని మరమ్మతులు చేయించారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.మంచి నీటి ఓవర్ హెడ్ ట్యాంకుల పై సరైన మూతలు ఉండే విధంగా నీటి కాలుష్యం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆమె ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎన్ని బోర్లు మరమ్మతులు చేయించారు వాటి ప్రస్తుత స్థితిగతులు ఎంటి అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ,మిషన్ భగీరథ బల్క్ వాటర్ సప్లై కు ఎలాంటి సమస్య లేదని, జిల్లాలోని 4 మున్సిపాలిటీలు, 255 గ్రామ పంచాయతీలకు అవసరం మేరకు నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. మండల స్థాయి నుండి గ్రామ స్థాయి,మున్సిపాలిటీలలో ఎంపీఓ లు,ఏఈ లు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ కార్యదర్శులు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే స్పందిస్తూ జిపి నిధులతో బోరు మోటార్లు, హ్యాండ్ పంపులు, ఇతర తాగునీటి వనరులకు మరమ్మతు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, మిషన్ భగీరథ ఎస్.ఈ జగన్ మోహన్, ఇంట్రా, గ్రిడ్ ఈఈ లు శ్రీధర్ రెడ్డి, భీమేశ్వరరావు, డి ఆర్ డి ఓ నర్సింగరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ డిఈ లు, ఏఈ లు, ఎంపిఓ లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# వామపక్షాల జిల్లా సదస్సును జయప్రదం చేయాలి



అలంపూర్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 08:ఈ నెల 13న గద్వాల జిల్లా కేంద్రంలోని %చీ+ూ% భవన్ లో జరిగే వామపక్షాల జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాజు తెలిపారు. సోమవారం అలంపూర్ కెవిపిఎస్ కార్యాలయంలో సిపిఎం పార్టీ టౌన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి.రాజు, మండల కార్యదర్శి బి.నరసింహ మాట్లాడుతూ... ప్రస్తుతం జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు ఏడు విడతలు కాకుండా ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. వార్డు మెంబర్ నుండి పార్లమెంటు ఎన్నికల వరకు ఒకేసారి జెమిని ఎన్నికలు నిర్వహించాలని అనుకునే కేంద్ర బిజెపి ప్రభుత్వానికి పార్లమెంటు ఎన్నికలను ఏడు విడతలుగా ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. సమయము డబ్బు ఆదా అయితే ఎన్నికల కోడ్ వల్ల అభివృద్ధి ఆగిపోతే ఒకే దశలో పార్లమెంటు ఎన్నికలు నిర్వహించడానికి ఎందుకు సాధ్యం కావడం లేదని విమర్శించారు. కేంద్ర ఎన్నికల సంఘం అధికారులను చేతిలో పెట్టుకుని మోసపూరిత వాగ్దానాలతో మరోసారి అధికారంలోకి రావడానికి 7 విడతలుగా ఎన్నికలు నిర్వహిస్తున్నారని అన్నారు. అట్టడుగు కులాల వారికి రిజర్వేషన్లు అమలు అయ్యే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నారని విమర్శించారు. బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, రైల్వే,విమానయానం, పోర్టులు తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడంతో రిజర్వేషన్లు అమలు అయ్యే పరిస్థితి లేదని అన్నారు. ప్రైవేటు రంగంలో కూడా అట్టడుగు కులాల వారికి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో అధికారంలో ఉన్న ప్రతిపక్ష పాలక పార్టీలను ఈడి ఐటి పేరుతో బెదిరించడం లొంగదీసుకోవడం చేస్తున్నారని, గట్టిగా వ్యతిరేకించే వారిని జైలుకు పంపడం సరైనది కాదన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను కూల్చడం, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ నియంతృత్వ పోకడలు అమలు చేస్తున్నారని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గల దేశంలో అన్ని మతాలను సమానంగా చూడాల్సిన పాలకులు మతాల మధ్య వైశ్యామ్యాలు పెంచి వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని అందులో భాగమే సి ఏ ఏ చట్టం అమలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.దీనివల్ల దేశంలో ఉన్న మైనార్టీ ముస్లిం మతస్తులు అభద్రత భావానికి గురయ్యే అవకాశం ఉందని అన్నారు. నాలుగు వందల ఎంపీ స్థానాలు వస్తే భారత రాజ్యాంగం మారుస్తామని బిజెపి నాయకులు బహాటంగా ప్రకటించారని గుర్తు చేశారు. బిజెపిని ఒంటరి చేసి ఓడించాలని లేనియెడల అంబేద్కరిస్టులు, కమ్యూనిస్టులు, ప్రజాస్వామిక వాదులపై, దళితులపై మైనార్టీలపై అక్రమ కేసులు పెడతారని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు అమలుకు నోచుకోక విద్య వైద్యం ఉపాధి లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడతారని అన్నారు. ఇప్పటికే దేశంలో ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని, నిరుద్యోగ సమస్య పెరిగిందని, రైతులు కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని తెలిపారు. కావున వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో దేశంలో ఎక్కడికక్కడ బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నరసింహ, ఆశన్న,మాలిక్ భాష, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి: జిల్లా ఎస్పీ రితిరాజ్



గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 08 : ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ను సోమవారం జిల్లా ఎస్పీ రితిరాజ్ జిల్లా పోలీస్ కార్యాలయం లో నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 7 మంది బాధితుల ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించి, బాధితుల సమస్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులలో అస్తి పంపకాలు చేయనందున కొడుకులు బయ భ్రాంతులకు గురి చేస్తున్నారు అని ఒక పిర్యాదు, పొలం బాటకు సంబందించి ఒక పిర్యాదు,అక్రమంగా భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు అనీ ఒక పిర్యాదు,ప్రేమ పెళ్లి చేసుకున్న తమకు పోలీస్ భద్రతా కావాలని ఒక పిర్యాదు,భార్య భర్తల మధ్య గొడవకు సంబందించి ఒక పిర్యాదు మరియు ఇతర అంశాలకు సంబంధించిన సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను ఎస్పీ పరిశీలించారు.ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎస్సై లను,సీ.ఐ లను జిల్లా ఎస్పీ ఆదేశించారు.కుటుంబ తగాదాలకు సంబందించి వెంటనే కౌన్సిలింగ్ నిర్వహించాలని,సివిల్ వివాదాలను కోర్టు లలో పరిష్కరించుకునేల బాధితులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు.

# గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



కల్వకుర్తి, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి): కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మార్చల్ల గేటు దగ్గర చలివేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి రమేష్ చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నాయని వచ్చిపోయే ప్రయాణికులు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని వారు తెలిపారు. అదేవిధంగా చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఏర్పాటు చేసినందుకు పంచాయతీ సెక్రటరీ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి మాజీ వార్డు సభ్యులు నరేష్ గౌడ్, డొక్కా లింగం, గౌస్దిన్, వెంకట్ రెడ్డి, నజురుద్దీన్, ఆవ మల్లయ్య , బాలయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు ఉన్నారు.

# అన్ని వర్గాలకు లయన్స్ క్లబ్ సేవలు

– లైన్స్ క్లబ్ అధ్యక్షులు కల్మిచర్ల రమేష్

కల్వకుర్తి ఏప్రిల్ 8( ప్రజా జ్యోతి) సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు లయన్స్ క్లబ్ కల్వకుర్తి ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు అందిస్తున్నామని లైన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు కల్మిచర్ల రమేష్ అన్నారు సోమవారం కల్వకుర్తి మండలం పంజుగుల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భోజన ప్లేట్లను పంపిణీ చేశారు వందమంది విద్యార్థులకు వీటిని అందజేశారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కల్వకుర్తి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవలను విస్తృతంగా కొనసాగిస్తున్నామన్నారు రాబోయే రోజుల్లో మరిన్ని సేవలు అందిస్తామన్నారు విద్యార్థులు బాగా చదువుకొని ఉపాధ్యాయులకు కన్న తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని రమేష్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, కోశాధికారి గోవిందు శ్రీనివాస్ మెంబర్షిప్ కమిటీ చైర్మన్ గుబ్బా కిషన్ సభ్యుడు దారముని గణేష్ కొండూరు కృష్ణయ్య ఉపాధ్యాయురాలు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.




## కోర్టు మరమ్మత్తుల నిధులకై

# ఎమ్మెల్యేను కలిసిన కల్వకుర్తి న్యాయవాదులు

కల్వకుర్తి, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి) శిథిలావస్థకు చేరిన కోర్టు భవన మరమ్మత్తుల నిధుల గురించి పనులు త్వరగా చేపట్టాలని కోరుతూ కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట్ల వెంకటరమణ జనరల్ సెక్రెటరీ లక్ష్మణ్ రాజ్ సీనియర్ న్యాయవాది వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిశారు. వర్షాకాలంలో వర్షానికి కోర్టు భవనం రికార్డు రూమ్ ఇతర గదులు వర్షానికి నీరుకారి కోర్టు విధులకు ఆటంకం ఏర్పడుతుండడంతో విలువైన డాక్యుమెంట్లు తడిసిపోయి కక్షిదారులు తీవ్రంగా నష్టపోతున్నారని నిధులు వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేనుకోరారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందున జూన్ 4వ తేదీ వరకు తానేమి చేయలేనని కోడ్ ముగిసిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా కోర్టు నిధులకై కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి న్యాయవాదులకు హామీ ఇచ్చారు. అనంతరం నూతనంగా కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన కోట్ల వెంకటరమణ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన లక్ష్మణ్ రాజులను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఠాకూర్ బాలాజీ సింగ్పాల్గొన్నారు న్యాయవాదులు భాస్కర్ రెడ్డి రామ్ గోపాల్, ప్రశాంత్ జయంతి కుమార్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



### ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# ఆలయ నిర్మాణానికి సిమెంట్ అందజేత





**కల్వకుర్తి ఏప్రిల్ 8( ప్రజా జ్యోతి)** కల్వకుర్తిమండల పరిధిలోని ముకురాల గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణానికి ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 సిమెంటు బస్తాలను అందజేశారు. ఆలయ అభివృద్ధి కొరకు మరిన్ని సహాయ సహకారాలు అందజేస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి తెలిపారు ఆలయ నిర్మాణానికి సహకరించినందుకు గ్రామస్తులు అందరూ సుంకిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రతాపరెడ్డి, మల్లేష్, సతీష్,ముద్దమల్ల శ్రీను, వెంకటయ్య,నరసింహ ,సైదులు,శివ కుమార్,నిరటీ కుర్మయ్య, కషాన్న, అంజి, కుర్మయ్య,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తుంది

– శివంపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోడకంచి సుదర్శన్ గౌడ్





**శివంపేట ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం,మైనారిటీల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తుందని, మైనార్టీల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేస్తుందని శివంపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ అన్నారు,మండల కేంద్రమైన శివంపేట మసీద్ లో అలాగే గూడూరు గ్రామపంచాయతీ మసీద్ లో సోమవారం ముస్లిం సోదరులకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు మరియు పండుగ సరుకులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బాసంపలి శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్,మాజీ ఎంపిటిసి జంగా వెంకటేష్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, ఉషగొని శంకర్, కొడకంచి గణేష్ గౌడ్, నాని, అబ్దుల్ అజీజ్, అబ్దుల్ హమీద్, ఖదీర్, మోల్సాబ్, షబ్బీర్, ఖాదర్, తదితరులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## హైదరాబాద్ సత్యసాయి సభ్యులు డెస్కులు అందజేత

**రాయపోల్ ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):** పాఠశాల అభివృద్ధి కోసం సౌకర్యాలు కల్పించి పేద విద్యార్థులకు విద్యను అందించాలని సంకల్పంతో బేగంపేట హైదరాబాద్ సత్యసాయి సభ్యులు కెవిఎస్ సాయికుమార్,రోటరీక్లబ్ వ్యవస్థాపక సభ్యులు విక్రమ్ మెహత ప్రాథమిక పాఠశాలలకు డెస్కు బహుకణ చేయడం జరిగిందని ఆరేపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మె-ంత్తం రెడ్డి, రాయపోల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ అన్నారు. సోమవారం రాయపోల్ ప్రాథమిక పాఠశాల, ఆరెపల్లి ప్రాథమిక పాఠశాలకు డిస్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులే విద్యను అభ్యసిస్తారని వారందరికీ ప్రభుత్వం కల్పించే సార్వత్రిక ప్రాథమిక విద్య పూర్తి స్థాయిలో అందడానికి తమ వంతు సహకారంగా బేగంపేట హైదరాబాద్ సత్యసాయి సేవా సమితి, రోటరీ క్లబ్ కృషి చేయడం అభినందనీయమన్నారు. రాయపోల్ ప్రాథమిక పాఠశాల (65),ఆరేపల్లి ప్రాథమిక పాఠశాల (16), అదేవిదంగా గజ్వేల్ మండలం సంగుపల్లి ప్రాథమిక పాఠశాలకు (20) డెస్కులు అందించడం జరిగిందన్నారు. ఈ డెస్కులు అందించడానికి సహకారం అందించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ తులసిదాస్ కి అదేవిదంగా బేగంపేట హైదరాబాద్ సత్యసాయి సేవాసమితి సాయికుమార్, రోటరీ క్లబ్ వ్యవస్థాపకులు విక్రమ్ మెహతా లకు ఆరెపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యంరెడ్డి, రాయపోల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లా, సంగుపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



# చెరువు, కుంటల వద్ద పోలీస్ హెచ్చరిక బోర్డులు

**సిర్గాపూర్ ఏప్రిల్ 08(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని గ్రామాల్లో సోమవారం ఎస్సై మహిపాల్ రెడ్డి నల్లవాగు (సుల్తానాబాద్)తదితర చెరువులు, కుంటలు,డ్యామ్ల వద్ద,కాలువల వద్ద పోలీస్ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఎస్సై మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... వేసవికాలంలో పాఠశాల, కళాశాల విద్యార్థులకు వేసవి కాలం సెలవులు కాబట్టి విద్యార్థులు సెలవులు ఉన్నందున ఈతకు వెళ్లి ప్రమాదషత్తు నీటిలో మునిగిపోయే ప్రమాదం ఉంది కావున అలా జరగకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎస్ఐ మహిపాల్ రెడ్డి ముందస్తుగా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశామని అన్నారు.



# లిటిల్ స్టార్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

– ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రోళ మహేష్

**కంగ్టి, ఏప్రిల్ 8(ప్రజాజ్యోతి)** ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా పాఠశాల నడుపుతున్న మండల కేంద్రమైన కంగ్టి లోని లిటిల్ స్టార్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని స్థానిక తహసీల్దార్ విష్ణుసాగర్ కు ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని లిటిల్ స్టార్ పాఠశాల లో మౌలిక వసతుల కల్పించకుండా పాఠశాల నడుపుతున్నారని అదేవిధంగా ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తూ ధనదర్జన ధ్యేయంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని పాఠశాల యజమాన్య ఆగడాలతో విద్యార్థుల తల్లిదండ్రులు ఏమి చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ క్రమంలో నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు చెల్లించకపోవడంతో పాఠశాల యజమాన్యాం తమ ప్రతాపని విద్యార్థులపై చూపిస్తున్నారు. ఫీజులు చెల్లించడం లేదని కారణంతో పలువురు విద్యార్థులను గంటపాటు ఎండలో నిలిచి ఉన్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్ఎఫ్ఐ దృష్టికి తెచ్చినట్టు తెలిపారు. కాగా సోమవారం పాఠశాలకు సందర్శించగా అర్హత లేని ఉపాధ్యాయులతో పాఠశాల నడిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పాఠశాలపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అబ్రహం, అనిల్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం

చిన్నారులను ఫీజుల కోసం వేధిస్తే ప్రభుత్వ చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటాం. లిటిల్ స్టార్ పాఠశాల పై ప్రత్యేక దృష్టి సారిస్తం. ఇలాంటి ఘటనలు పునరుద్ధం కాకుండా చర్యలు తీసుకుంటాం.. కంగ్టి.ఎంఈఓ శంకర్



# బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశం



**జహీరాబాద్, ఏప్రిల్ 08( ప్రజా జ్యోతి న్యూస్ )** పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల సన్నాహక సమావేశం లో భాగంగా పట్టణంలోని అతిధి హోటల్ సోమవారం జరిగిన అసెంబ్లీ నియోజకవర్గంలోని జహీరాబాద్ మండల స్థాయి బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ఆధ్వర్యంలో నిర్వ హించడం జరిగింది. ముఖ్య అతిధులుగా హాజరైన జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు జహీరాబాద్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ సమన్వయకర్త దేవి ప్రసాద్, మాజీ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నరోత్తమ్, మాజీ మార్కెట్ ఛైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మన్ పెంటా రెడ్డి, పాక్స్ ఛైర్మన్ మచెందర్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు సరస్వతి రెడ్డి యూత్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, బీసీ సెల్ అధ్యక్షులు అమిత్,మైనారిటీ సెల్ అధ్యక్షులు వహీద్, సోషల్ మీడియా విజయ్ వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు ఇస్మాయిల్ మల్చల్మా, బస్వరాజు బూచినెల్లి, శంకర్ బర్దిపాడ్, రాములు హుగ్గెల్లి ,వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ కుటుంభ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌కు గట్టి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

కల్హేర్ ఏప్రిల్ 08(ప్రజాజ్యోతి):సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గట్టి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆయన కల్హేర్ లో బిఆర్ఎస్ పార్లమెంట్ చంద్రశేఖర్ సోమవారం సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ నుండి టిఆర్ఎస్ సృజన్ సాధించడం ఖాయమని చెప్పారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి,నాయకులు పాల్గొన్నారు



## ఖేడ్ సన్నాహక సమావేశంలో మంత్రి దామోదర్



నారాయణ్ ఖేడ్ ఏప్రిల్ 08(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ పట్టణంలో సోమవారం నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఇందులో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ముఖ్య అతిధిగా హాజరై సమావేశాన్ని కొనసాగించారు.రాబోయే ఎన్నికల పట్ల కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి, జుకల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావ్, ఎంపి అభ్యర్థి సురేష్ శెట్కార్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



హుస్నాబాద్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి): ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ జిల్లా అధ్యక్షుడు ధరావత్ తిరుపతి నాయక్ జన్మదిన వేడుకలను గిరిజన సంఘాల నాయకులు అభిమానులు సోమవారం హుస్నాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. గిరిజనుల హక్కుల కోసం తిరుపతి నాయక్ అహర్నిశలు కృషి చేస్తారని పేర్కొన్నారు. భగవంతుడు ఆయనకు అష్టైశ్వర్యాలు చేకూర్చాలని, రానున్న రోజుల్లో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## రాజ్యాంగ రక్షణ యాత్ర బహిరంగ సభకు భారీగా తరలిన నాయకులు



హుస్నాబాద్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి): జాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ అద్దంకి దయాకర్ నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షులు దళితరత్న పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు సారథ్యంలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్, అక్కన్నపేట మండలంలోని మాలపల్లి గ్రామం నుండి పలు వాహనాలలో మహిళలు, పురుషులు రాజ్యాంగ రక్షణ యాత్ర బహిరంగ సభకు అక్కన్నపేట మండల అధ్యక్షులు యాస శ్రీనివాస్ నాయకత్వంలో యాత్రను విజయవంతం చేయడానికి బయలుదేరి వెళ్లారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తాసిల్దార్ శ్రీనివాస్ చారి



శివంపేట (ప్రజాజ్యోతి): దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు ప్రతి గింజ ప్రభుత్వమే కొంటుంది తాసిల్దార్ శ్రీనివాస్ చారి,శివంపేట మండల కేంద్రంలో సోమవారం కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు,ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ చారి రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని ప్రైవేట్ వ్యక్తులకు అమ్మి మోసపోవద్దన్నారు, ప్రభుత్వ ధర 2203గా నిర్ణయించబడ్డదని తెలిపారు,కోపరేటివ్ సొసైటీ మధు మాట్లాడుతూ శివంపేట మండలంలో 16 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉంటాయని రైతులు వాటిలోని ధాన్యం విక్రయించాలని అన్నారు,ధాన్యం సంబంధించిన డబ్బులు తొరగానే రైతుల ఖాతాలో జమ చేయబడతాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కిషన్,కోపరేటివ్ సొసైటీ సిబ్బంది,రైతులు,ఉన్నారు

## సామాజిక ఉద్యమాలను బలపరచండి

– విరివిరిగా విరాళాలు ఇవ్వండి సీఐటీయూ




జహీరాబాద్, ఏప్రిల్ 08( ప్రజా జ్యోతి న్యూస్ ) సామాజిక ఉద్యమాలను బలపరచాలంటూ సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు మాజీ వ్యవస్థాపక అధ్యక్షులు బిటి రణధివే వర్ధంతి ఏప్రిల్ 6నుంచి అంబేద్కర్ జయంతి వరకు మహనీయుల జయంతి వర్ధంతిల సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో సామాజిక సంఘీభావ నిధిని నేడు మహీంద్రా%డ% మహీంద్రా, మహీంద్రా ట్రాక్టర్స్, సీఐఇ పరిశ్రమల్లో సీఐటీయూ జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్. మహిపాల్ మాట్లాడుతూ సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీపిలుపులో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి వర్ధంతి ల సందర్భంగా సామాజిక ఉద్యమాల సంఘీభావనిధిని వసూలు చేసి సామాజిక సంఘాలకు అందిస్తా మన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళిత గిరిజన బహుజన మైనార్టీల సమస్యలు పరిష్కారం చేయకుండా వారిని ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్న దుస్థితి అన్నారు. దేశంలో నేటికీ కుల వివక్షత, అంటరానితనం, పేదరికం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని అన్నారు. పాలకులు వివక్షతను రూపుమాపకుండా చోద్యం చేస్తున్నారని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం దళిత గిరిజన మైనార్టీల పట్ల కక్షపూరితంగా కులం పేరుతో మతం పేరుతో ప్రాంతం పేరుతో దాడులను ప్రోత్సహిస్తుందని మండి పడ్డారు. సామాజిక న్యాయం, మత సామరస్యం, ఆర్థిక సమానత్వం, కుల నిర్మూలన, వంటి లక్ష్యాల సాధన కోసం సిఐటియు దేశవ్యాప్తంగా అనేక పోరాటాలను నిర్వహిస్తుందని అన్నారు, కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల కూడా కులం పేరుతో మతం పేరుతో విభజించి పాలించాలనే విధంగా చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు, సామాజిక ఉద్యమాలకు సీఐటీయూ సంఘీభావంగా అన్ని రకాల తోడ్పాటును భవిష్యత్తులో అందిస్తుందని ప్రత్యక్ష పోరాటాల్లో భాగస్వామ్యం అవుతామని వారు అన్నారు, ప్రజలు సామాజిక ఉద్యమా లను బలపరిచి విరివిరిగా విరాళాలు ఇచ్చి ప్రజాఉద్యమాలు బలపరచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఆయా పరిశ్రమల ప్రధాన కార్యదర్శులు పి.రాజిరెడ్డి, గణేష్, సందీప్ రెడ్డి, నాయకులు బాబు, బాల్ రాజు, మని, సూరి, నరేష్, సురేష్, రాజేష్, మహేశ్వర్, పాషా,తదితరులు ఉన్నారు.

## మెదక్ పార్లమెంటులో గులాబీ జెండా ఎగరడం ఖాయం

– బిజెపి కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు

– కేసీఆర్ హయాంలో రైతులు సంతోషంగా ఉంటే కాంగ్రెస్ హయాంలో తీవ్ర ఇబ్బందులు

– మండల అధ్యక్షుడుగా ఎన్నికైన రహిమొద్దిన్‌ను సన్మానిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు



దౌల్తాబాద్/ రాయపోల్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి: దౌల్తాబాద్ మండలం బిఆర్ఎస్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సయ్యద్ రహీముద్దీన్ ను పార్టీ నాయకులు కార్యకర్తలు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్ష పదవి ఇచ్చినా జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి పార్టీ కార్యకర్తలు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. మండలంలోని ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తా, ఎవరికి ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని కార్యకర్తలు అధైర్య పడకుండా మెదక్ ఎంపీ సీటు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి. రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని కార్యకర్తలు నిరుత్సాహ పడకుండా పార్టీ కోసం పనిచేయాలి కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను కడుపులో పెట్టుకుని చూసుకుంటానాని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉమ్మడి నరసింహారెడ్డి, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు సర్రా రాజేందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు స్టీవన్ రెడ్డి, మాజీ సర్పంచ్ దార సత్యనారాయణ, నల్ల ఆంజనేయులు, రాజిరెడ్డి,నల్ల స్వామి, యూత్ నాయకులు సయ్యద్ ఖాళీలోద్దీన్, పవన్,శేఖర్,మల్లేష్, మణికంత, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

### అసెంబ్లీ మైనార్టీ సెల్ ఎన్నికల

# పరిశీలకుడిగా ఇమ్రాన్‌అలీ నియామకం



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట కాంగ్రెస్ అసెంబ్లీ మైనార్టీ సెల్ ఎన్నికల పరిశీలకుడిగా ఇమ్రాన్ అలీ నియామకమయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి పరానాజ్మీ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పదవీతో తన బాధ్యత పెరిగిందన్నారు. మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పిన అధిష్ఠానానికి ధన్యవాదాలు తెలిపారు.

# లక్ష ఓట్ల మెజారిటీతో నీలం మధు గెలుపు తొగుట

**తొగుట ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి ):** లోకసభ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయమని తోగుట కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు చింత లక్ష్మి అన్నారు సోమవారం నాడు వారు తోగుట లో విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ తూచా తప్పకుండా అమలు చేస్తుందని అన్నారు ఇప్పటికే ఐదు గ్యారంటీలు అమలు చేసిందని అన్నారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉచిత కరెంటు పేదలకు ఎంతో దోహాద పడుతుందని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాలను దృష్టి పెట్టుకొని నీలం మధును ఎంపిక చేయడం గొప్ప విషయమని అన్నారు నీలం మధుని ఎంపీగా గెలిపించి సిఎం కు గిఫ్టుగా ఇస్తామని అన్నారు

# రోడ్డు సైడ్ బర్మ్స్ నుఢీ కొట్టిన అశోక్ లీలాండ్

### – రెండు ముక్కలైన ప్రయాణికుని కాలు



**కొడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 8** డ్రైవర్ నిర్లక్ష్యంతో అశోక్ లీలాండ్ బండి రోడ్డు సైడ్ బూర్మ్స్ ను ఢీ కొట్టిన సంఘటనలో ఒకరి కాలు రెండు ముక్కలైన సంఘటన మండల పరిధిలోని తిమ్మాపూర్ గేటు సమీపాన సోమవారం రోజున సాయంత్రం చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తే బూరుగడ్డ గ్రామానికి చెందిన కాశ బోయిన వెంకయ్య బిఆర్ఎస్ నాయకులు అశోక్ లీ లాండ్ బండిలో నర్సాపూర్లో జరిగిన బిఆర్ఎస్ సన్నాహక సమావేశానికి బయలుదేరి నర్సాపూర్ వెళు తుండగా తిమ్మాపూర్ గేట్ సమీపన డ్రైవర్ నిర్లక్ష్యంతో అశోక్ లిలాండ్ బండి రోడ్డు సైడ్ ఉన్నటువంటి బుర్మ్స్ ఢీ కొట్టింది ఈ ఘటనలో డ్రైవర్ ప్రక్కనే కూర్చున్న కాశ బోయిన వెంకయ్య ఎడమకాలు రెండు ముక్కలైంది ర్యాలీలో కూర్చున్న 20 మందిలో పదిమందికి గాయాలయ్యాయి గాయాలైన వారిని నర్సాపూర్ హాస్పిటల్ లో చికిత్స జరుపుతున్నారు వెంకయ్య కాలు రెండు ముక్కలు కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని యశోద హాస్పిటల్ తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు ఈ మేరకు కొడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఏప్రిల్ 11న జరిగే మహనీయుల జన్మదిన ఉత్సవ శోభాయాత్ర




**సిద్దిపేట ఏప్రిల్ 8( ప్రజాజ్యోతి)** స్థానిక ప్రెస్ క్లబ్ లో పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కర్రోల్ల రవిబాబు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 11వ తేదీన పీడిత ప్రజల విముక్తి ప్రదాతలు అయిన మహాత్మ జ్యోతిరావుపూలే, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కాన్సిరాముల జన్మదిన ఉత్సవాలను పురస్కరించుకుని జరగబోయే సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మన దేశంలో మన తెలంగాణలో 90% ప్రజలు వేల సంవత్సరాలుగా కుల వ్యవస్థ కారణంగా అణచివేతకు, పీడనకు, వివక్షకు గురై విద్యకు, భూమికి, సంపదకు, రాజ్యాధికారానికి దూరమై దుర్భరంగా బ్రతుకుతూ తరతరాలుగా తమ జీవితాన్ని కోల్పోయారు అలాంటి ప్రజల బాధల నుండి విముక్తి కల్పించడానికి ఆ పీడిత సమాజం నుండే విముక్తి ప్రదాతలు జన్మించారు. వారే జ్యోతిరావుపూలే, డాక్టర్ అంబేద్కర్, సాహు మహారాజ్, కాన్సీరాము లు వీరి సామాజిక, రాజకీయ యుద్ధం వలెనే నేడు 90% మన బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు భారత రాజ్యాంగం ద్వారా మానవ హక్కుల పొంది బ్రతుకుతున్నారు. అందుకని మన బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు మన మహనీయుల పోరాట మార్గంలో నడిచి వారి ఆశయాలు ఫలించడానికి తెలంగాణలో మూడున్నర కోట్ల మంది మన ప్రజాబలగం ఒకటై రాజకీయ యుద్ధం చేయాలి రాజ్యాధికారాన్ని సాధించాలి అదే మనం మన మహనీయులకు అందించే ఘన నివాళి. అందులో భాగంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 11 వ తారీకు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి రోజున 500 మందితో శోభాయాత్ర మరియు భారీ సభను ఏర్పాటు చేయడం జరుగుతోంది దీనికి అన్ని వర్గాల ప్రజలు, మేధావులు విద్యావంతులు ప్రజాస్వామ్యవాదులు అందరూ భాగస్వాములు కావాల్సిందిగా మరియు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బోయిని సదన్ మహరాజ్,ప్రధాన కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షులు చందు, జిల్లా కార్యదర్శి డి. బి. రాజు, జిల్లా కమిటీ సభ్యులు జ్యోతి, పరమేశ్వరి, ప్రసన్న, అంజి, అనిల్,దీపక్ పాల్గొన్నారు.

# పరామర్శ

**సిద్దిపేట ఏప్రిల్,8( ప్రజాజ్యోతి):** రెడ్డి జెఎసి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, రైతు నేత ఐలేని మల్లికార్జున్ రెడ్డిని రైతు సంఘం నాయకులు సోమవారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యం కారణంగా సిద్దిపేటలో ని మిట్టపల్లి సురభి హాస్పిటల్ లో సైనస్ సర్జరీ జరిగి చికిత్స పొందుతున్నారు. మల్లికార్జున్ రెడ్డి త్వరగా కోలుకోవాలని రైతు సంఘం నాయకులు ఆకాంక్షించారు. మల్లికార్జున రెడ్డి ఆరోగ్య పరిస్థితులను వైద్యులు దినేష్ అడిగి తెలుసుకున్నారు. రైతు సంఘం నాయకులు మందపల్లి వెంకట్ రెడ్డి, నక్కల చంద్రారెడ్డి , భూపతి రెడ్డి, రాజ నర్సయ్య, చిరంజీవి, గాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు



**సిద్దిపేట ఏప్రిల్,8( ప్రజాజ్యోతి)** తెలుగు నూతన సంవత్సరాది శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలన్నారు. ఉగాది పచ్చడిలాగే మీ జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరుతూ తెలుగు వారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సందర్భంగా శ్రీ క్రోధి నా అంత శోభయమానంగ విరిజిల్లాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం అన్నిరంగాల్లో పురోభివృద్ధిని సాదించాలని తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురువాలని, రైతులు ఆనందంతో పాడి పంటలతో వర్ధిల్లాలన్నారు. ఈ క్రోధి నామ సంవత్సరంలో అన్ని పాలద్రోలి అన్నింటా శుభం జరగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకున్నారు.

# కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని కలిసిన చేర్యాల న్యాయవాదుల అడ్ హక్ కమిటీ



**చేర్యాల ప్రజాజ్యోతి :**జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని సోమవారం చేర్యాల ప్రాంత న్యాయవాదుల అడ్ హక్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి చేర్యాల కోర్టు పరంరాంభోత్సవానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేర్యాల కోర్టు ప్రారంభోత్సవానికి కావలసిన సంపూర్ణ సహకారం అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల అడ్ హక్ కమిటీ కన్వీనర్ ఆరేళ్ల వీరమల్లయ్య, కో–కన్వీనర్లు గాజుల రవీందర్, మెరుగు రమేష్ న్యాయవాదులు గూడెపు శ్రీధర్, నీరటి వెంకటేష్, నల్లగొండ సంతోష్, మోకురాజు రెడ్డి, దర్శనం ప్రశాంత్, గుస్క వెంకటేష్, పొన్నం సురేష్ పాల్గొన్నారు.

# ఉగాది శుభాకాంక్షలు తెలిపిన గోనె మార్కండేయులు

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా బిజెపి మీడియా సెల్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ గోనె మార్కండేయులు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన సిద్దిపేటలో మాట్లాడుతూ తెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలన్నారు. తెలుగు వారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సందర్భంగా శ్రీ క్రోధి నామం అంత శోభయమానంగ విరిజిల్లాలని ఆకాంక్షించారు.

# ఉపాధి పనుల పరిశీలన



**జగదేవపూర్, ఏప్రిల్8(ప్రజాజ్యోతి):** ఉపాధి కూలీలు వడదెబ్బ నుంచి జాగ్రత్తలు తీసుకోవాలని గొల్లపల్లి ప్రత్యేక అధికారి దేవయ్య అన్నారు. సోమవారం గ్రామంలోని కుమ్మరి కుంటలో చెరువు పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు ఎండలో పనిచేస్తున్న సందర్భంగా వడదెబ్బ నుంచి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రతిరోజు ఉదయం 7 గంటల వరకు పనులకు వెళ్లి 10 గంటల లోపు పూర్తిచేసుకుని ఇంటికి చేరుకోవాలన్నారు. ఉపాధి కూలీలకు ఆశ వర్కర్స్ ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించడం జరుగుతుందన్నారు. పనిచేస్తున్న సందర్భంలో కూలీలు ఎలాంటి అవస్థలకు గురైన వెంటనే దగ్గర ఉన్న ఆసుపత్రికి వెళ్లాలని కోరారు. కూలీల సంఖ్య పెంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మహేష్ యాదవ్, కార్యదర్శి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పండుగ శుభాకాంక్షలు



**జగదేవపూర్, ఏప్రిల్8(ప్రజాజ్యోతి):** ఉగాది పండుగను తెలుగు ప్రజలు వైభవంగా నిర్వహించుకోవాలని జగదేవపూర్ యూత్ నాయకులు వినోద్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన జగదేవపూర్ లో మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు ప్రజలకు కొత్త సంవత్సరం పండుగని ప్రజలంతా పండుగ పర్వదినాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని తెలిపారు. తంద్రుచుల పచ్చడి, దేవతల మొక్కులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు. జగదేవపూర్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు ఉగాది తెలుగు పండుగ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మెదక్ గడ్డపై గులాబీ జెండా ఎగుర వేస్తాం

## – బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి కనకయ్య



**జగదేవపూర్, ఏప్రిల్8(ప్రజాజ్యోతి):** రాబోయే ఎంపి ఎన్నికల్లో మెదక్ గడ్డమీద గులాబీ జెండా ఎగురవేసి మరోసారి ఉమ్మడి మెదక్ జిల్లా గులాబీ కంచుకోట అని నిరూపిద్దా మని జగదేవపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి కనకయ్య పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ రాజీలేని పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతో పాటు గత పదేళ్లలో తెలంగాణ ఖ్యాతిని దేశంలోనే నెంబర్ 1 గా నిలిపే దిశలో అన్ని రంగాల్లో అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నడిపిన గొప్ప నాయకుడు కేసిఆర్ అని కొనియాడారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ఏ మాత్రం సహ కారం అందించకున్నా కరోనా లాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా తెలంగాణలో అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కెసిఆర్ కొనసాగించి ఒక బలమైన ఆర్థిక సామాజిక పునాదిని రాష్ట్రానికి వే శారని తెలిపారు. కానీ నేడు రాష్ట్రం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయ కక్షసాధింపులతోనే కాలం గడుపుతూ పాలనను గాలికొదిలే సిందని విమర్శించారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం రైతును, వ్యవసాయాన్ని ప్రథమ ప్రాధాన్యతగా తీసుకొని పని చేసి పంట ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానానికి తీసుకువస్తే ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటు కరెంట్ అటు సాగునీళ్లు ఇవ్వకుండా పంటలను ఎండబెతుందని మండిపడ్డారు. ప్రభుత్వానికి ముందుచూపు పట్టింపులేని కారణంగా కరువు పరిస్థితులు అలుముకున్నాయని ఎద్దేవా చేశారు. వంద అబద్దాలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని వంద రోజులు ఆరు గ్యారెంటీ అమలు చేస్తామని బ్యాండ్ పేపర్ మీద రాసి ఇచ్చిన మోసం వదలకు బోనస్ ఇస్తామని చెప్పి నేడు కోడ్ వచ్చిందని మాయమాటలు చెబుతున్నారు అన్నారు. నాడు కెసిఆర్ ఉన్నప్పుడు కరెంటు ఉన్నదా అని మోటార్లు కాలిపోతున్నాయని ట్రాన్స్ఫార్మర్లు వెళుతున్నాయి అన్నారు. ఎక్కువ పింఛన్ ఇవ్వకపోగా జనవరి నెల పింఛన్ ఏ కొట్టిందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా 2500 రూపాయలు. కళ్యాణ లక్ష్మి 1 లక్ష రూ.లతో పాటు తులం బంగారం. 500 రూ.లకే..గ్యాస్ సిలిండర్. 2 లక్షలు రుణ మాఫీ. చేస్తామని చెప్పి ఇవ్వలేదు అన్నారు. కాంగ్రెస్ అడుగుపెట్టగానే కరువు వచ్చిందన్నారు.ఒక్క ఉద్యోగ పరీక్ష నిర్వహించకుండా 30 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు కాంగ్రెస్ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఇంటింటికిమంచి నీళ్ళు ఇచ్చింది, కేసీఆర్ కిట్ ఇచ్చింది, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ ఇచ్చింది, చెరువు కుంటలు బాగు చేయడం జరిగిందని, రైతు బంధు, రైతు బీమా ద్వారా రైతులను అదుకున్నది కేసీఆర్ కాదా అని ఆయన ప్రశ్నించారు. మొన్న ఎన్నికల్లో కొద్దిలో ఓడి పోయామని, నేడు బదులు తీర్చు కోవలన్నారు. జూటా మాటల రఘునందన్ కు బుద్ది చెప్పాలన్నారు. ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఎడ్ల బండి, నిరుద్యోగ భృతి, ఫించన్లు, రైలు బండి తెస్తా నని మోసం చేశాడని, ఎమ్మెల్యే ఎన్నికల్లో ఆయనని చిత్తుగా ఓడించారన్నారు. కేసీఆర్ కన్నా భక్తుడు ఎవరన్నా ఉన్నారా అని, యాదగిరి గుట్ట బ్రహ్మాండంగా నిర్మించుకోలేదా అని ఆయన తెలిపారు. దేవుని మీద రాజకీయాలు బీజేపీ వాళ్లు చేస్తున్నారని ప్రజలు గమనించాలన్నారు.11 ఏళ్ళు జాయింట్ కలెక్టర్, కలెక్టర్ గా పనిచేసిన వెంకట్రామరెడ్డి సేవలు వినియోగించుకోవలన్నారు.100 కోట్ల ట్రస్టుతో యువత, మహిళ లకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రారామిరెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు.

# సబ్బుబిళ్ల మీద ఉగాది చిత్రం వేసిన రామకోటి రామరాజు

**రాయపోల్ ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి)** శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని ఉగాది చిత్రాన్ని సబ్బుబిళ్ల మీద అద్భుతంగా చిత్రించి శుభాకాంక్షలు తెలిపారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ క్రోధి నామ సంవత్సరం అందరికి శుభాకాంక్షలు కలగాలని, తీపి చేదు కలిసిందే జీవితం. కష్టం, సుఖం తెలిసిందే జీవితం. ఆ జీవితంలో ఆనందోత్సవాలన్ని పూయించేందుకే ఈ సంవత్సరం వస్తుందన్నారు.





# దేశానికి రక్షణ సైనికులు అయితే సైనికులకి రక్షణ మోదీ సర్కార్



**రాయపోల్ ఏప్రిల్ 08 ప్రజా జ్యోతి.** కుటుంబాలకి దూరంగా వేల కిలోమీటర్ల దూరంలో ఉండే దేశ సరిహద్దులకు సైనికులు రక్షణగా నిలిస్తే, అలాంటి సైనికుల ప్రాణాలకి మోడీ సర్కార్ గ్యారంటీ ఇస్తుందని నీల చంద్రం తెలిపారు. 2014 కంటే ముందు యూపీఏ 10 సంవత్సరాల పాలనలో అటు సైనికులకు ఇటు దేశంలో ఉన్న ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని నిత్యం ఎక్కడో ఒకచోట బాంబు మోతలతో తెల్లారేదని అన్నారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలతో దేశంలో పరిస్థితులు హల్లోకొల్లోలంగా ఉండేవి అని అన్నారు. కాంగ్రెస్ పాలన అంటేనే బాంబుల మోతలు స్కాముల నిందెలతో ప్రపంచం ముందు తల దించుకొని నిలబడే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. అందుకే దేశ సరిహద్దుల్లో ఉండే సైనికులు దేశానికి రక్షణ కల్పిస్తూ భద్రంగా తిరిగి తమ కుటుంబాలను కలుసుకోవాలి అంటే సెంట్రల్ లో మళ్లీ మోడీ సర్కార్ రావాలని ఆకాంక్షించారు. దీనికై సిద్దిపేట జిల్లాలో ఉన్న సైనిక కుటుంబాలను కలుస్తూ వారి కుటుంబ సభ్యులతో పాటు వారి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులతో పెద్ద ఎత్తున కమలం పువ్వు మీద ఓటు వేసి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావుని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# మైనర్ హిందూ యువకుడిని ఇస్లాంలోకి మతమార్పడి





**దోమ,ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని గొడుగోనిపల్లి లో ఈ సంఘటన చోటుచేసుకుంది.గొడుగోనిపల్లి గ్రామస్తులైన పాలేపల్లి సాయిలు,పెంటమ్మ ల కుమారుడైన మహేష్ పల్లవి కాలేజీ పరిగి లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు.అయితే మహేష్ తల్లిదండ్రులు,గ్రామస్తులు చెప్పిన వివరాల ప్రకారం ఈ నెల 6 వ తేది శనివారం నాడు అదే గ్రామానికి చెందిన మహేష్ స్నేహితులైన ఆరిఫ్, వాహిద్, సమీర్, సమీర్, సద్దాం, లు కలిసి మహేష్ ను గ్రామంలోని మజీద్ కు తీసుకెళ్ళి రహస్యంగా కొందరు ముస్లీం మత పెద్దల సమక్షంలో ఇస్లాం మతం లోకి మతమార్పడి చేసినట్లు వెల్లడించారు.ఇట్టి విషయానికి సంబంధించిన పోటోలు,వీడియో ను సోషల్ మీడియా లో ముస్లీం యువకులు పోస్ట్ చేయడం ద్వారా తల్లిదండ్రులకు,గ్రామస్తులకు తెలియడంతో తీవ్ర మనస్తాపానికి,ఆందోళన కు గురయ్యారు.ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు తన కుమారుడైన మహేష్ ని మందలించి ఏప్రిల్ 8 సోమవారం ఉదయం గ్రామంలోని హనుమాన్ టెంపుల్ దగ్గరికి తీసుకెళ్ళి గ్రామస్తులు, పూజారి సమక్షంలో తిరిగి హిందూ మతంలోకి మార్చారు.ఏదేమైనా ఇలాంటి సంఘటనలు మరలా పునరావృతం కాగూడదని,ఎవరైనా బలవంతంగా మతమార్పడి చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఇలాంటి వారిపైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు,హిందూ పెద్దలు,హిందూ సంఘాలు,గ్రామస్తులు కోరారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మోహిని అవతార పల్లకి మహోత్సవం



**కొడంగల్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి న్యూస్::** కోడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవంలో భాగంగా 5వ రోజు "మోహిని అవతార పల్లకి ఉత్సవం" కన్నుల పండుగగా కొనసాగింది. మోహిని అవతారోత్సవం గురించి ఆలయ అర్చక స్వాములు తెలియజేస్తూ తత్వవేత్తల దృష్టిలో విష్ణుమూర్తి మాయావిలాసమే మోహిని అవతారం. ఆయన ఈ లోకాన్ని నడిపించే స్థితికారుడు. మరి ఈ లోకం నిజమే అన్న భ్రాంతిలో జీవులు మనుగడ సాగించాలంటే 'మాయ' ఉండాల్సిందే కదా! ఆ మాయకు ప్రతిరూపమే మోహిని!ఈరోజున స్వామి వారు "మోహిని దేవి" మనకు దర్శనమిస్తున్నారన్నారు. ఈ అవతారపు మూలాలు క్షీరసాగరమథనంలోనే కనిపిస్తాయి. రాక్షసులకు అమృతం దక్కకుండా, వారి దృష్టిని మరల్చేందుకు విష్ణుమూర్తి దాల్చిన రూపే 'మోహిని'. ఆ మోహిని మాయలో పడిన రాక్షసులు అమృతాన్ని సైతం పోగొట్టుకుంటారు. ఈ కథ వెనుక జీవితపు సత్యం కూడా గోచరిస్తుంది. క్షీరసాగరమథనాన్ని సంసారపు జంఝాటాలతో పోలుస్తారు. ఇందులో మోహానికి కనుక లోబడిపోతే, మనిషిలోని తామస తత్వం రాక్షస స్థాయికి దిగజారిపోతుంది. ఆ మోహాన్ని దాటుకుంటేనే జన్మరాహిత్యం అనే అమృతం దక్కేది. మోహినీ అవతారం క్షీరసాగరమథనంలోనే కాకుండా ఇతర సందర్భాలలో కూడా ప్రస్తావన వస్తుంది. భస్మాసురుడనే రాక్షసుని మోహితుడిగా చేసి, తన చేత్తో తనే భస్మమయ్యేట్లుగా చేస్తుంది మోహిని. ఆనాటి మోహిని అవతారం లో స్వామి ఎలావుండే వారో, నేడు మోహిని అలంకార సేవలో భక్తులకు దర్శనమిచ్చి, ప్రాపంచిక కోరికలు అనబడే మాయకు గురికాకూడదని ఈ అవతారం భక్తులను జాగృతి పరుస్తున్నది తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో వాయిద్య కారులు శ్రీవారిని విశేష మృదంగా వాద్యముల కీర్తనలతో చతుర్ మాడ వీధుల్లో ఊరేగే దివ్య దృశ్యాన్ని భక్తులు కనులారా వీక్షించారు. కార్యక్రమంలో భక్తజనులు మరియు పురప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల చుట్టూ మురుగునీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### – ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివశంకర్



ధారూర్ ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) ఓవైపు ఎండలు విపరీతంగా కొట్టడం మరోవైపు ఇండ్ల మధ్యలో మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు ఎక్కువగా తయారై దోమ కాటుకు గురై జ్వరాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఎండలో బయట తిరగరాదని వడదెబ్బ తగిలే అవకాశం ఉందని నీళ్లు ఎక్కువ మొత్తంలో త్రాగాలని నాగసముందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివశంకర్ ప్రజలకు సూచించారు.సోమవారం నాడు తన సిబ్బందితో కలిసి జ్వరాలు వచ్చి చికిత్స పొందుతున్న వారిని గ్రామంలో పర్యటించి తగు సూచనలు సలహాలు అందించారు. ఇండ్ల ముందు చుట్టూ ప్రక్కల బ్లీచింగ్ పౌడర్ వేసుకోవాలని నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మహమ్మద్ హోలీ, ఆశ వర్కర్ లావణ్య పాల్గొన్నారు.

### ముఖ్య నాయకులతో సమీక్ష

## సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





కొడంగల్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి న్యూస్: అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొట్టమొదటిసారిగా సోమవారం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల తన సొంత స్వగృహానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీచంద్రెడ్డి తో కలిసి చేరుకోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ఉమ్మడి కొడంగల్ నియోజకవర్గం లోని ఐదు మండలాలు మద్దూరు, కోస్గి , బొమ్రాస్పేట్ , దౌల్తాబాద్, కోడంగల్ ఐదు మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వంశీచంద్రెడ్డి గెలుపుకు సహకరించాలని ముఖ్య నాయకులు కార్యకర్తలకు తెలియజేశారు. మండలాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించి నాయకులకు దిశా నిర్దేశం చేశారు . అనంతరం ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు కొడంగల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి , సంపత్ కుమార్, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి , పలువురు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు , పలు మండలాలకు చెందిన ఎంపీపీలు జెడ్పిటిసిలు కాంగ్రెస్ పార్టీకి చెందిన అధ్యక్ష కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మై వేములవాడ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



వేములవాడ, ఏప్రిల్ 8, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలోని ప్రధాన బస్టాండ్ వద్ద శ్రీరామ వాటర్ ప్లాంట్ నిర్వాహకులు కత్రోజ్ అశోక్ అందించిన సహకారంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం డిపో మేనేజర్ చేరాల మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మురళీకృష్ణ మాట్లాడుతూ మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని, అంగవైకల్యం గలవారికి బాస్ పాసులు ఇప్పించడం, బస్ స్టేషన్ నందు బేబీ ఫీఫింగ్ సెంటర్ ఏర్పాటుతో పాటు గత 3 సంవత్సరాల నుండి ప్రయాణీకులకు, భక్తులకు బస్టాండ్ నందు చలివేంద్రం ఏర్పాటు చేసి ఎంతోమంది దాహార్తి తీరుస్తున్న ట్రస్టు సేవలు అభినందనీయమని అన్నారు. ట్రస్టు సభ్యులు గొంగళ్ళ రవికుమార్ మాట్లాడుతూ గత 3 సంవత్సరాల నుండి ఎండాకాలంలో బస్ స్టేషన్ బయట చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రయాణీకులకు, భక్తులకు మినరల్ వాటర్ అందించడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయించిన డిపో మేనేజర్ మురళీకృష్ణకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, గొంగళ్ళ రవికుమార్, పొత సంతోష్, ప్రతాప నటరాజు, అసిస్టెంట్ మేనేజర్ బి వర్ధిలాల్, పీఆర్వో శ్రీనివాస్ యాదవ్, అంజి, శ్రీనివాస్, సూపరింటెండెంట్ సత్యనారాయణ, అకౌంటెంట్ శిరీష, ఆర్ఎల్ రాజం తదితరులు పాల్గొన్నారు.

### నియోజకవర్గ ప్రజలకు ఉగాది పండుగ

## శుభాకాంక్షలు తెలియజేసిన ఎనుముల తిరుపతిరెడ్డి



కొడంగల్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి న్యూస్ ఉమ్మడి కొడంగల్ నియోజకవర్గ ప్రజలకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో ఉమ్మడి కొడంగల్ నియోజకవర్గ ప్రజలందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. తెలుగు నామాది నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు నింపాలని మనసారా కోరుకుంటున్నట్లు ఎనుముల తిరుపతిరెడ్డి తెలిపారు . ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అభిలషించారు. ప్రస్తుత శ్రీ క్రోధి నామ సంవత్సరంలో నియోజకవర్గం మరింత ప్రగతి సాధించాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# ప్రాణం తీసిన ఆస్తి తగాదాలు



యాలాల్ ఏప్రిల్ 8 ప్రజాజ్యోతి ఆస్తి తగదాలు ఓ వ్యక్తి ప్రాణాన్ని ప్రాణం తీశాయి. దాయాదుల దాడిలో దారుణ హత్యకుగురయ్యాడు. ఈ సంఘటన యాలాల మండలం పగిడిపల్లి గ్రామంలో కలకలం రేపింది. గ్రామస్తులు అందించిన ప్రాథమిక సమాచారం మేరకు గ్రామానికి చెందిన ఎర్ర పకీరప్ప, ఎర్ర హన్మప్ప (45), ఎర్ర సమ్మప్పలు అన్నదమ్ములు. గత కొన్ని రోజులుగా అన్నదమ్ముల మద్య ఆస్తితగాదాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం ఎర్ర హన్మప్పపై దాయాదులు దాడి చేసినట్లు తెలిసింది. ఈ దాడిలో హన్మప్ప రక్తగాయాలతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న రూరల్ సీఐ అశోక్ కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. జరిగిన సంఘటనపై దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

## నీటి ఎద్దడి నివారణ కొరకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు

కోరుట్ల ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలందరికీ తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడకుండా కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు కోరుట్ల మున్సిపల్ కమిషనర్ తిరుపతి తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారిచేసినారు. అట్టి ఆదేశాల ప్రకారం పురపాలక సంఘ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.టోల్ ఫ్రీ 18004254346 మరియు హెల్ప్ లైన్ నెంబర్ 08725299961 ల ద్వారా ఉదయం 6:00 గం" నుండి సాయంత్రం 6:00 గం" ల వరకు పట్టణ ప్రజలకు త్రాగునీటి సరఫరా లో ఏదైనా ఇబ్బందులు ఏర్పడితే వెంటనే పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు ఫిర్యాదు చేసినచో మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి మీ యొక్క తాగునీటి సమస్యలను పరిష్కరించగలరని తెలిపారు. కావున ప్రజలు ఈ టోల్ ఫ్రీ నెంబర్ను ఉపయోగించి తాగునీటి ఇబ్బందుల నుంచి బయట పడాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.

## ప్రజల్లో ఆత్మవిశ్వాసం కోసమే ఫ్లాగ్ మార్చ్



కొడిమ్యాల,ఏప్రిల్ 08,(ప్రజాజ్యోతి):శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లా పోలీసులు,కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు డిఎస్పీ రఘుచందర్ తెలిపారు.జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సోమవారం కొడిమ్యాల మండల కేంద్రంలో పోలీసులు,కేంద్ర బలగాలతో కొడిమ్యాల బస్టాండ్ నుండి మున్నూరు కాపు సంఘం వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలకు ప్రశాంత,స్వేచ్ఛయుత వాతావరణంలో నిర్వహం చేందుకు, ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ప్రజలు ఎటువంటి భయబ్రాంతులకు లోను కాకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.అదనపు ఎస్పీ భీమ్ రావు(ఏఆర్),సిఐఎస్ఎఫ్ అధికారులు యోగేందర్ సింగ్,సోను లలాని,సీఐ నీలం రవి,స్థానిక ఎస్సై సందీప్,వివిధ మండలాల ఎస్సైలు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

## – మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**(ప్రజా జ్యోతి ఏప్రిల్ 8/ తలకొండపల్లి )** రంగారెడ్డి జిల్లా కర్తాల్ మండల కేంద్రంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ సేవలతోనే సమాజంలో తగిన గుర్తింపు గౌరవం లభిస్తాయని, సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గంప వెంకటేశుగుప్తా సహకారంతో, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ చెన్నకిషన్ రెడ్డి పర్యవేక్షణలో, ఏర్పాటు చేసిన రాగి అంబలి కేంద్రాన్ని, సోమవారం కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో కలిసి స్థానిక ప్రజానీకానికి, ప్రయాణికులకు ఉచితంగా రాగి అంబలిని అందించారు. అనంతరం జైపాల్ యాదవ్ మాట్లాడుతూ, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ సహకారంంతో, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో మండుటెండల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రాగి అంబలి కేంద్రాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. వేసవి కాలంలో పేద ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశ్యంతో, పేద ప్రజల ఆకలి తీర్చేందుకు, మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో ఆరోగ్యకరమైన రాగి అంబలిని ఉచితంగా అందించడం అభినందనీయమని, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులతో పాటు, లయన్స్ క్లబ్ నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు. రాగి అంబలి కేంద్రం నిరుపేదలకు వృద్ధులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఎండలకు ప్రయాణికులకు ఉపశమనంగా,ఆసరగా ఉంటుందని తెలిపారు లయన్స్ క్లబుతో పాటు, స్వచ్ఛంద సంస్థల సేవలను ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెంకటేష్ గుప్తా,లయన్స్ క్లబ్ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి ఎఎస్ఐ సీతారాంరెడ్డి, ఆర్య వైశ్య సంఘం మండల గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా,భరత్ యాదవ్, కుమార్ గౌడ్, డాన్ శ్రీను, పాండు తదితరులు ఉన్నారు.

# బిజెపిలోకి భారీ సంఖ్యలో మహిళలు: కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి ప్రాంతానికి చెందిన చందానగర్ డివిజన్ నాయకురాలు శోభాదూబే తిరిగి బిజెపిలో భాస్కర్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరడం జరిగింది. బిజెపి రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కరరెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. స్థానికంగా నివసించే ఆర్.లలిత కూడా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కసిరెడ్డి భాస్కరరెడ్డి మాటాడుతూ%ా% మహిళలకు బిజెపిలో ఉన్న గౌరవం మరెక్కడా లేదని అంటూ బిజెపి ప్రభుత్వం మహిళలకు అత్యున్నత చట్ట సభలో 33% రిజర్వేషన్లు కల్పించిందని బిజెపిని ఆదరించాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు సామాన్య ప్జలకు చేరేలా చూడాలని ప్రతి ఒక్కరూ బిజెపికి ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరి త్రినాథ్, వి. అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

# ఫతేనగర్‌లో ఘనంగా అమావాస్య అన్నదాన కార్యక్రమం



**బాలానగర్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) :** ఫతేనగర్ కి చెందిన టీం 8 సోషల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి నెల అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తారు. అమావాస్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఫతేనగర్ వార్డ్ ఆఫీస్ కార్యాలయ ప్రాంగణం లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అనంతరం భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామయోగి గుప్త, వీరేశం గుప్తా, నాగేశ్వరరావు గుప్తా, సత్యం గుప్తా, వాసు గుప్తా, పుల్లయ్య గుప్తా, సత్యం గుప్తా, నాగేశ్వరరావు గుప్తా పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్

# ఆధ్వర్యంలో కవి సమ్మేళనం: తాటి బోయిన రామస్వామి



**శేరిలింగంపల్లి, ఏప్రిల్08 (ప్రజాజ్యోతి):** క్రోధినామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చందానగర్ లో గల విశాఖ శారదాపీఠ పాలిత వెంకటేశ్వర స్వామివారి దేవాలయ ప్రాంగణంలో ఆర్కిటెక్ట్ యెండూరి సురేష్ బాబు సౌజన్యంతో, పాలకమండలి వారి సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈ కవి సమ్మేళనాన్ని ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన సత్యసాయి జ్యోతి ప్రదీపన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య వంగర త్రివేణిగారు (హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం), అతిథులుగా ఆచార్య బాశెట్టి లత,చిత్రకవితా సామ్రాట్ చింతా రామకృష్ణారావు,అవధాని ములుగు అంజయ్యగారు, కటకం వెంకటరామ శర్మగారలు విచ్చేశారు. హాస్య బ్రహ్మ శంకరనారాయణగారు కవి సమ్మేళన కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి అతిథులు ఈ కవి సమ్మేళనములో పాల్గొన్న కవిపుంగవులు 60 మందిని సాంప్రదాయ బద్ధంగా శాలువా, జ్ఞాపిక, పుష్పగుచ్ఛముతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అథితి హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఆచార్య వంగర త్రివేణిగారు మాట్లాడుతూ... ఉగాది పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న కవిసమ్మేళనానికి ఆహ్వానించడం తనకెంతో సంతోషాన్ని కలుగజేస్తుందని అన్నారు. కవులు, కళాకారులు ఈ వసంత ఆగమనమంతోనే ఆనంద పరవశం పొందుతారని అన్నారు. ఈనాటి కవుల గానం అద్భుతంగా ఉందన్నారు. అందరు గొప్పకవులు అని, అనుభవం గడించినవారని పేర్కొన్నారు. క్రోధి నామ సంవత్సరానికి స్వాగతం పలుకుతూ స్వచ్ఛమైన, నిర్మలమైన మనస్సుతో ఆలాపించిన కవితలు రస భావానుభూతిని కలిగించాయని అన్నారు. తెలుగువారి ఆచార సంప్రదాయాలతో పాటుగా సామాజిక, సాంస్కృతిక అంశాలను కవులు తమ తమ కవితల్లో వర్ణించారని అన్నారు. ఇక పండుగ విశేషాలను తెలుపూ ఉగాది పచ్చడి, పంచాంగ శ్రవణం ప్రాశస్త్యాన్ని వివరించారు. భారతీయ సంప్రదాయం ప్రకారం ఉగాది అంటే యుగానికి ఆది అని, నక్షత్రానికి ఆది అని అన్నారు. ఉగాదిని మనం చైత్ర శుక్లపాడ్యమి రోజున జరుపుంకుంటామని ఆన్నారు. ఋతువులన్నింటిలో చైత్రం శ్రేష్టమైందని అన్నారు. ఈ రోజుననే బ్రహ్మ దేవుడు సృష్టిని ప్రారంభించినట్టుగా పెద్దలు చెబుతుంటారని అన్నారు. శాలివాహన చక్రవర్తి పట్టాభిషిక్తుడై శాలివాహన శకంతో యుగకర్తగా భాసిల్లడం వల్ల ఆయనకు స్మృతిగా ఉగాది జరుపుకుటున్నారని అన్నారు. ఉగాది పండుగలో అందరికి ఇష్టమైంది ఉగాది పచ్చడి. షడ్రుచుల సమ్మేళనం అని అన్నారు. కటువు, కషాయం, తీపి,ఒగరు, లవణం,పులుపు మేళవింపు అని అన్నారు. దీనిని సేవించడం ద్వారా మానవులు తమ జీవితాల్లోని సుఖం,దు:ఖం, కష్టం, సంతోషం, బాధ, ఆనందం అవలీలగా భరిస్తారని అన్నారు. ఈ పచ్చడిలో శాస్త్రీయ - ఆధ్యాత్మిక అనుబంధం పరిమలిస్తుందని అన్నారు. ఈ సంబర్భంగా ఆచార్య వంగర త్రివేణి తాను రాసిన “ఉగాది పచ్చడి” అనే శీర్షిక మీద చక్కని కవితను ఆలాపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక కమిటీ సభ్యులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నండూరి వెంకటేశ్వర రాజు,విజయలక్ష్మి, జనార్ధన్, నల్లగొర్ల శ్రీనివాసరావు, జీ.వి.రావు,జిల్ మల్లేష్,ఉమా చంద్రశేఖర్, శివరామకృష్ణ, బారన్న, ఎం.ఎస్. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిముక్కల పద్మారావుని కలిసి

# కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన పట్నం మహేందర్ రెడ్డి

## – సానుకూలంగా స్పందించిన గొట్టిముక్కల పద్మారావు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) :** మాజీ మంత్రి, ప్రస్తుత శాసనమండలి సభ్యులు, పట్నం మహేందర్ రెడ్డి సోమవారం సీనియర్ రాజకీయ నాయకులు గొట్టుముక్కుల పద్మారావు ని మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఆహ్వానానికి గొట్టుముక్కుల పద్మారావు సానుకూలంగా స్పందించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భేటీలో భాగంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ఎన్నికల వ్యూహాలు, జరుగుతున్న పరిణామాలపై సుధీర్ఘంగా చర్చకు వచ్చాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్, మేకల మైఖేల్, మహిళా నాయకురాలు దుర్గారాణి, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పాపి రెడ్డి నగర్‌లో అక్రమ నీటి వ్యాపారాన్ని

# వెంటనే నిలిపివేసి భూగర్భ జలాలను కాపాడండి

– ఎమ్మార్వోకు వినతి పత్రాన్ని ఇచ్చిన పాపిరెడ్డినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రారెడ్డి



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) :** పాపిరెడ్డినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి పాపిరెడ్డి నగర్ లో భూగర్భ జలాలు అడుగంటి పోతున్న సందర్భంగా అక్రమ నీటి వ్యాపారం అరికట్టాలని ఆదివారం దీక్ష చేపట్టడం జరిగింది. అదేవిధంగా సోమవారం అక్రమ నీటి వ్యాపారం ఆపి పాపిరెడ్డి నగర్ లో భూగర్భ జలాలు కాపాడాలని వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మరియు బస్తివాసులతో కలిసి వెళ్లి ఎమ్మార్వో కి మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింలు ముదిరాజ్, సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, అనంత రాములు, కెవి. రాజు మోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి, ధర్మారావు, కన్నారావు, వనం ఆంజనేయులు, హనుమంత రెడ్డి, కనక రెడ్డి, వెంకట్ రెడ్డి, శరత్ రెడ్డి, పాండు గౌడ్, జగదీష్, శోభా రెడ్డి, అరుణ అక్క, పద్మ, మానెమ్మ, లక్ష్మీనారాయణ, చారి, బాల్ రెడ్డి, బస్తీ వాసులు పాల్గొన్నారు.

# దేశంలో మరొక సారి మోడీ సర్కార్ రావాలి

– బిజెపి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బూత్ స్థాయి సమ్మేళనం

– తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో 17 స్థానాలలో గెలవడం ఖాయం: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం హిమాయత్ నగర్ ఎక్స్ రోడ్ జేపిఎల్ కన్వెన్షన్ హాల్లోని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బూత్ స్థాయి సమ్మేళనం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు.చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల లో 3లక్షల మెజారిటీతో మనం గెలవ బోతున్నాం. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని వివిధ పార్టీల నుండి ఇప్పటివరకు 5000 పైగా జాయిన్ అయ్యారు. గ్రామాల ప్రచారానికి వెళితే బిజెపికి ఓటు వేస్తామని అని ప్రజలు అంటున్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ ఖాయమని చెప్పున్నారు యువకులు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ 17 స్థానాలలో విజయం సాధించడంతో హిందువులకి న్యాయం జరుగుతుంది.తెలంగాణ పోలీస్ శాఖలో కూడా లవ్ జిహాద్ జరుగుతున్నాయి, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా సపోర్ట్ చేస్తున్నరు.త్రిపుల్ తలాక్ చట్టాన్ని రద్దు చేస్తే ముస్లిం అందరూ సహకరించారు. రాహుల్ గాంధీ అధికారంలోకి వస్తే త్రిబుల్ తలాక్ చట్టాన్ని అమల్లోకి వస్తుందని జిఎస్టిని రద్దు చేస్తాం అని అన్నారు.కాంగ్రెస్ మేనిఫెస్టో పెట్టిన ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేని ప్రభుత్వం.చేవెళ్ల ప్రాంతం అభివృద్ధి చేయడానికి బిజెపి పార్టీ ముందుకు వస్తుంది అన్నారు.వికారాబాద్ అనంతగిరి కొండల్లో ఉన్న అనంత పద్మనాభ స్వామి దేవాలయ అభివృద్ధికి 100 కోట్లు చేసిన బిజెపి పార్టీ. ఐకమత్యంతో కలిసి చేవెళ్ల ప్రజలు అందరూ కూడా బిజెపి కి పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.జూన్ తర్వాత లక్ష మందితో వికారాబాద్లో నరేంద్ర మోడీ సభ నిర్వహిస్తామని కార్యకర్తలకి చెప్పారు.

### రెస్పాన్సిబుల్ ఇన్ ఫ్లూయెన్సింగ్

# ఈ-లెర్నింగ్ కోర్సు'ను ప్రారంభించిన ఏఎస్ సీఐ



**హైదరాబాద్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) :** ఏఎస్ సీఐ అకాడెమీ, అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఏఎస్ సీఐ) శిక్షణ విభాగం 'బాధ్యతగల ఇన్‌ఫ్లుయెన్సింగ్ కోర్సు' ఇ-లెర్నింగ్ సర్టిఫికేషన్‌ను ప్రవేశపెట్టినట్లు ఏఎస్ సీఐ సీఈఓ, సెక్రటరీ జనరల్ మనీషా కపూర్ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కంటెంట్ సృష్టికర్తలు ఏఎస్ సీఐ కోడ్, చట్టానికి అనుగుణంగా ఉండటానికి, ఇన్‌ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ పరిశ్రమలో నైతిక ప్రమాణాలు, పారదర్శకతను సమర్థించేలా రూపొందించ బడిందన్నారు. ఇంటరాక్టివ్ 'రెస్పాన్సిబుల్ ఇన్ఫ్లుయెన్సింగ్ ఇ-లెర్నింగ్ కోర్స్' రెండు గంటల వ్యవధిలో ఉంటుందన్నారు. అనేక అంశాల శ్రేణిని కవర్ చేస్తూ 21 చిన్న విభాగాలుగా విభజించ బడిందన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో వినియోగదారుల అవగాహనలు, ప్రవర్తనలను రూపొందించడంలో సృష్టికర్తలు గణనీయమైన ప్రభావాన్ని కలిగి ఉన్నారని తెలిపారు. కోర్సును విజయవంతంగా పూర్తి చేసి, మూల్యాంకనం చేసిన తర్వాత, పార్టిసిపెంట్లకు 'రెస్పాన్సిబుల్ ఇన్ఫ్లుయెన్సింగ్ సర్టిఫికేట్' అందించ బడుతుందన్నారు.

# శ్రీ క్రోధిలో అన్నిరంగాల్లో శుభాలు కలగాలి

– తెలుగు ప్రజలకు మోత్కుపల్లి ఉగాది శుభాకాంక్షలు



**హైదరాబాద్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) :** శ్రీ క్రోధ నామ సంవత్సరంలో అందరికీ, అన్నీ శుభాలు జరగాలని మాజీ మంత్రి, మోత్కుపల్లి నరసింహులు ఆకాంక్షించారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ క్రోధ నామసంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరి సంపదలు, ఆనందాలు వెల్లివిరియాలని ఆశించారు. తెలుగు నూతన సంవత్సరంలో సమృద్ధిగా వానలు కురిసి, పంటలు బాగా పండాలని, రైతులకు అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. అలాగే సకల వృత్తులవారు ఆనందంగా ఉండాలని, పల్లెలు పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడాలని, మన సంస్కృతీ సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు

– బిజెపి మండల ఉపాధ్యక్షులు కేశపల్లి వెంకట్ రాం రెడ్డి



**చేవెళ్ల ఏప్రిల్ 08(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని చేవెళ్ళ మండల ఉపాధ్యక్షులు కేశపల్లి అన్నారు. సోమవారం ఆయన ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ... చేవెళ్లలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నిత్యం చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో ప్రజా సమస్యలపై పోరాడుతూ... ప్రశ్నించే గొంతుక కొండదన్నారు. గడిచిన ఐదు ఏండ్లలో మాజీ ఎంపి గడ్డం రంజిత్ రెడ్డి పాలనలో చేవెళ్ళలో తీరని విధ్వంసం జరిగిందన్నారు.మోడీ హయాంలోని బిజెపి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చి చేవెళ్ల పార్లమెంట్ ను మరింత అభివృద్ధి చేసుకునే సమయం ఆసన్నమైందన్నారు. గత ఐదేళ్ల పాలనలో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే స్కాములు అవినీతికి కేర్ ఆఫ్ అడ్రస్ అన్నారు. మోడీ హయాంలోని బిజెపి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చి చేవెళ్ల పార్లమెంట్ ను మరింత అభివృద్ధి చేసుకునే సమయం ఆసన్నమైందన్నారు. గత ఐదేళ్ల పాలనలో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే స్కాములు అవినీతికి కేర్ ఆఫ్ అడ్రస్ అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం చెందిందన్నారు. సాధ్యం కానీ హామీలతో గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలను మోసం చేసి గెలిచిందన్నారు. బిజెపితోనే దేశ అభివృద్ధి సాధ్యమని మోడీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషాలతో ఉన్నారన్నారు. మోడీ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి కార్యకర్త ప్రజలకు చేరవేయాలన్నారు. చేవెళ్ల పార్లమెంట్ లో బిఆర్ఎస్ కాంగ్రెస్ మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. దేశానికి మూడోసారి మోడీనే ప్రధానమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కొండా స్థానిక నాయకుడిగా ప్రజల కష్టసుఖాలు తెలిసిన నేతగా ప్రతి ఐదు సంవత్సరాలు ప్రజాక్షేత్రంలో ప్రజలతో ఉన్న నేత కొండ విశ్వేశ్వర్ రెడ్డి. చేవెళ్ల పార్లమెంటు అభివృద్ధి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తోనే సాధ్యమన్నారు. ఇప్పటికే పార్లమెంట్ పరిధిలో కొండ చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చేవెళ్ల పార్లమెంట్ లో కొండ గెలుపును ఎవరు ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. కొండ గెలుపు లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు.

# చేవెళ్ల పార్లమెంటు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్



**చేవెళ్ల ఏప్రిల్ 08(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరియు చేవెళ్ల పార్లమెంటు ప్రజలకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. తెలుగు నామాది నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు నింపాలని కోరుకుంటున్నట్లు కాసాని తెలిపారు. ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు.ప్రస్తుత శ్రీ క్రోధి నామ సంవత్సరంలో రాష్ట్రం, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మరింత ప్రగతి సాధించాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో జీవించాలని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆకాంక్షించారు. ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు.ప్రస్తుత శ్రీ క్రోధి నామ సంవత్సరంలో రాష్ట్రం, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మరింత ప్రగతి సాధించాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో జీవించాలని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆకాంక్షించారు.

# సమానత్వ దిక్సూచి అంబేద్కర్

– షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**కొత్తూరు ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి)** ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర కరపత్రాన్ని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..భారతదేశంలోని అసమానతలపై విరోచిత పోరాటం చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందన్నారు. అంబేద్కర్ గారి త్యాగాల పోరాట ఫలితంగా భారత రాజ్యాంగం ద్వారా భారతదేశ ప్రజలకు హక్కులు, రిజర్వేషన్లు కల్పించబడ్డాయి అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, సమ సమాజమే లక్ష్యంగా ముందుకు కొనసాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు మైలారం సుబ్రహ్మణ్యం, చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కావలి గణేష్, షాద్నగర్ డివిజన్ అధ్యక్షులు జగన్, ఫరూక్నగర్ మండల్ అధ్యక్షులు గుర్రంపల్లి ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ కొత్తూరు మండల అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, నెహ్రూ, హేమంత్ శ్రీను, శ్రీనివాస్, గోవింద్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవా

– మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జిగా నియమించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

– ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) :** నా పై నమ్మకంతో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జిగా నియమించినందున ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గే కి ,రాహుల్ గాంధీ కి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకత్వానికి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ ఈ పదవి నాకు కట్టిపెట్టినందున మల్కాజ్గిరి అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలియజేస్తూ గత ఎన్నికల్లో ఇదే పార్లమెంట్ నియోజకవర్గం నుండి రేవంత్ రెడ్డి ని గెలిపించి చట్ట సభలకు పంపి వారి గలాన్ని విప్పి ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో పథకాలను మన ముందుకు తీసుకొస్తున్నారని అన్నారు. అదేవిధంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి ని గెలిపించుకున్నట్లు అయితే మన ప్రాంతం అభివృద్ధి చేస్తూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు సులువుగా చేరే విధంగా సునీత మహేందర్ రెడ్డి కృషి చేస్తారని గొల్ల జాన్ తెలిపారు.

## ఏపీ ఫిలిం ఛాంబర్ వారి ఉగాది పురస్కారం అందుకున్న సిఎల్ శ్రీనివాస్ యాదవ్



**(ప్రజా జ్యోతి ఏప్రిల్8/ తలకొండపల్లి)** తలకొండపల్లి మండల పరిధి వెల్జాల్ గ్రామానికి చెందిన తలకొండపల్లి మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ సోమవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కారాలో భాగంగా సామాజిక సేవ విభాగంలో లికల్వకుర్తి నియోజకవర్గం బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి.ఎల్ శ్రీనివాస్ యాదవ్ను లిప్రముఖ నిర్మాత ఏపీ ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు ఏ ఎమ్ రత్నం శ్రీనివాస్ యాదవ్ న్ సన్మానించి ఉగాది పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిలిం ఛాంబర్ కార్యదర్శి మోహన్ గౌడ్, ఇంజమూరి మధు ,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మాట ఇచ్చినం - మాట నెరవేర్చినం

– కల్లేపల్లి గ్రామంలో కోతుల ఇబ్బందిని తొలగించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

– ఫారెస్ట్ అధికారులు సమాచారం అందించి కోతులను పట్టించారు

– నేడు గ్రామానికి వెళ్లి పట్టుకున్న కోతులను పరిశీలించి వాటికి ఆహారం వేశారు

– ఎమ్మెల్యే పనితీరుపట్ల హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

**రాజాపూర్ ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):-** గత కొన్ని సంవత్సరాలుగా రాజాపూర్ మండలంలోని కల్లేపల్లి గ్రామంలో ఉన్న కోతులవల్ల గ్రామస్తులు దినదినం భయాందోళనలకు గురవుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో గ్రామంలో ప్రచార నిర్వహించిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ నేను ఎమ్మెల్యే గెలిచినాక మీ గ్రామంలో కోతుల ఇబ్బందిని తొలగిస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించి కోతులను పట్టించారు. నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి జనంపల్లి అనిరుధ్ రెడ్డి గ్రామానికి వెళ్లి కోతులను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే పట్టుకున్న కోతులకు ఆహారం వేశారు.

**ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ..** గత అసెంబ్లీ ఎన్నికల్లో మీ గ్రామానికి మాటిచ్చినట్లుగా అంగన్వాడి భవనానికి 18 లక్షలు సాంక్షన్ చేపించానని అన్నారు. అలాగే గ్రామంలో కోతుల ఇబ్బంది ఉన్నందున కోతులను లేకుండా చేస్తానని చెప్పినట్లుగా కోతులను పట్టించానని అన్నారు. డబల్ రోడ్డు మాట ఇచ్చినట్లుగా రంగారెడ్డి గూడ గ్రామం నుండి మీ గ్రామం మీదుగా ఈద్గాన్ పల్లి, రాజాపూర్ వరకు నెక్లెస్ రోడ్ శాంక్షన్ చేపించానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున శాంక్షన్ చేశారు. వాటిని పార్లమెంట్ ఎన్నికలు ముగిశాక ప్రతి గ్రామంలో ఉన్న నిరుపేదలకి అందిస్తామని అన్నారు.

## చేవెళ్ల పార్లమెంట్లో కొండ గెలుపు ఖాయం

– బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నితీష్ రెడ్డి



**చేవెళ్ల ఏప్రిల్ 08(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయమని రంగారెడ్డి జిల్లా బీజేవైఎం కార్యవర్గ సభ్యులు నితీష్ రెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ...దేశంలో 60 ఏళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి పనులను బిజెపి ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేసి చూపించారన్నారు. మళ్లీ మోడీ గెలిస్తే దేశాన్ని ప్రపంచంలో అత్యున్నత స్థానానికి చేరుస్తారని అన్నారు. జమ్మూ కాశ్మీర్ సమస్య 370 ఆర్టికల్ ద్వారా హిందువుల చిరకాల వాంఛ రామ మందిరం లాంటి ఎవరూ చేయలేని పనులు చేశారని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి గెలిస్తేనే దేశం షష్యశ్యామలంగా ఉంటుందని అన్నారు. ప్రతి పార్లమెంట్లో బిజెపి కార్యకర్త నిర్విరామంగా పని చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి బిజెపి సంక్షేమ పథకాల గురించి కార్యకర్తలు తెలియజేయాలని అన్నారు. ఈసారి చేవెళ్ల పార్లమెంట్ లోని ఓట్లు దేశ ద్రోహులకు కాకుండా దేశ సంరక్షకులకు వెయ్యాలనీ అన్నారు. నాయకుడు సరైనోడు అయితేనే దేశం సురక్షితంగా ఉంటుంది అన్నారు. కావున ప్రతి ఒక్కరూ తమ తమ ఓట్లను బిజెపికే వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కో కన్వీనర్ సింగపురం రమేష్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, దళిత మోర్చ మండల అధ్యక్షులు ఎర్రవల్లి అశోక్, ఓ బి సి మండల ఉపాధ్యక్షులు వద్దే గణేష్, బీజేవైఎం నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మెపా జిల్లా ప్రధాన కార్యదర్శిగా చామంతి క్రిష్ణ ముదిరాజ్



**చేవెళ్ల ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన చామంతి క్రిష్ణ ముదిరాజ్ ను మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర మెపా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అద్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్ గౌరవ అధ్యక్షులు డా.బోయిని జగన్ మోహన్ ముదిరాజ్ లు హాజరై మెపా జిల్లా ప్రధాన కార్యదర్శిగా చామంతి క్రిష్ణ ముదిరాజ్ నియమించి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా క్రిష్ణకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చామంతి క్రిష్ణ మాట్లాడుతూ..తమపై నమ్మకంతో జిల్లా కమిటీలో స్థానం కల్పించినందుకు రాష్ట్ర కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. జాతి అభివృద్ధి కోసం పని చేస్తానన్నారు. గ్రామాలలో ముదిరాజ్ సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. త్వరలో మండల కమిటీలు పూర్తి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. మెప కార్యక్రమాలల్లో పాల్గొని సహాయ సహకారాలు అందిస్తానన్నారు. సంఘం సభ్యులతో కలిసి ప్రభుత్వం పై ఒత్తిడి పెంచ్చి రిజర్వేషన్ సాధన కోసం పోరాడుతానన్నారు. జాతి కోసం ఐక్య ఉ ద్యమాలు చేసేందుకు వెనుకాడనన్నారు.

# కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

- తెలంగాణ వ్యకాసం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య
- వ్యకాసం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీఓకు వినతి
- మూన్నెల్లుగా డబ్బులు రాక కూలీల ఇబ్బందులు
- పే స్లిప్పులు ఇవ్వాలన్న నిబంధన ఉన్నా ఇవ్వడం లేదు



**యాచారం, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సోమవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పి. అంజయ్య ఇతరులు కలిసి ఎంపీడీవో నరేందర్ రెడ్డి కి వినతి అందజేశారు. అనంతరం అంజయ్య మాట్లాడుతూ.. మూడు నెలలుగా కూలీలకు నేటికీ కూలీ డబ్బులు రాకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. క్రమం తప్పకుండా పే స్లిప్పులు ఇవ్వాలన్న నిబంధన ఉన్నా ఇవ్వడం లేదని తద్వారా కూలీలు ఏడాదిలో ఒకటి రెండు వారాల డబ్బులు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. మండుతున్న వేసవి దృష్ట్యా ఉదయం వేళ మాత్రమే పనులు కల్పించి తేలికపాటి పనులు చెప్పాలని కొలతలు తగ్గించాలన్నారు. రెండు పూటలా ఫోటోలు తీయాలన్నా నేపథ్యంలో ఎండల దృష్ట్యా మధ్యాహ్నం రెండు గంటల వరకు పనిచేయాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. కూలీలకు రోజు కూలి రూ. 600 ఇవ్వడం, ఏడాదిలో 200 రోజుల పని కల్పనతో పాటు కూలీల ఇతర సమస్యలన్నీ పరిష్కరించాలని వినతిలో కోరారు. రాష్ట్ర కమిటీ సభ్యులు సి హెచ్ పుష్ప, ఐద్వా మండల కార్యదర్శి అరుణ తదితరులు వినతి అందజేసిన వారిలో ఉన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు




**(ప్రజా జ్యోతి ఏప్రిల్ 8/ తలకొండపల్లి)** తలకొండపల్లి మండల పరిధిలో సైబర్ నేరాల గురించి అవగాహనా కార్యక్రమం ఎస్ఐ ఎ.శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, బెట్టింగ్ ఫ్రాడ్, సెక్స్ టార్షన్,లోన్ ఆప్ల గురించి వివరించటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఐ శ్రీకాంత్ మాట్లాడుతూసైబర్ నేరాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి అని,లోన్,లాటరి పేరుతో వచ్చే మెసేజ్ లు కానీ,సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు చూసి ఆశపడి మోసపోకండి అని, ఒకవేళ ఏదైనా సైబర్ మోసానికి సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు తక్షణమే కాల్ చేయండి, ప్రస్తుత కాలంలో ప్రతీ ఒక్కరు స్మార్ట్ఫోన్లు కనీస అవసరాలయ్యాయి.బ్యాంకు ఖాతాలతో ఫోన్ నంబర్లు అనుసంధానం కావడంతో యాప్ లు డౌన్లోడ్ చేసుకుని చాలామంది నగదు రహిత లావాదేవీలు విషయం తెలుసుకునే సరికి సొమ్ము ఖాళీ కావడంతో బాధితులు ఇబ్బంది పడుతున్నారు.ప్రస్తుత రోజుల్లో అనేక సైబర్ మోసాలు బాగా పెరిగాయి. వీటి నుంచి బయటపడేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి అని ఎస్ ఐ మండల ప్రజలను కోరారు.

# తిమ్మారెడ్డి గూడలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ



**ప్రజా జ్యోతి(08.09.2024),** షాబాద్ :- హాజరైన ఎమ్మెల్యే కాలే యాదయ్య షాబాద్ మండలం లోని తిమ్మారెడ్డి గూడ గ్రామంలో గ్రామ సర్పంచ్ శకుంతల పాండు ఆధ్వర్యంలో డా, బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ,, ప్రతిఒక్కరు అంబేద్కర్ ఆశయాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. రజని సాయిచందు మాట్లాడుతూ,,విద్య, నైతికత ప్రజలకు ఉండాలన్నారు. సర్పంచ్ పాండు మాట్లాడుతూ,, ప్రజలలో చైతన్యం రావాలి, ఆత్మగౌరవం తో బతకాలన్నారు. ఈ కార్యక్రమం లో సున్నపు వసంతం,జె బి రాజు, మాస్టర్ జి, రాంచందర్, నర్సిములు, ప్రభాకర్, మద్దూర్ మల్లేష్, గ్రామ యువకులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణాలో బిజెపికి 17 పార్లమెంటు సీట్లు పక్కా

- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే లవ్ జిహాద్కు మద్దతిస్తుంది
- ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్ చట్టాలను రద్దు చేస్తారు
- కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి






**మొయినాబాద్, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):** తెలంగాణాలో త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి 17 పార్లమెంటు సీట్లు సాధిస్తుందని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే లవ్ జిహాద్ కు మద్దతిస్తుందని, ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్ చట్టాలను రద్దు చేస్తారని అన్నారు. సోమవారం మొయినాబాద్ మండలంలోని హిమాయత్ నగర్ జెబిఎల్ కన్వెన్షన్ లో బిజెపి పార్టీ పార్లమెంట్ నియోజకవర్గం చేవెళ్ల బూత్ స్థాయి కమిటీ కార్యకర్తల సమావేశాన్ని చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మాట్లాడుతూ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని, అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 17 స్థానాల్లో బిజెపి పక్కాగా విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. నరేంద్ర మోడీ బిజెపి పరిపాలనను చూసి ప్రజలు స్వచ్ఛందంగా మద్దతిస్తున్నారని, ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం చెప్పిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చిందని అన్నారు. దేశంలో మోడీ చేస్తున్నటువంటి అద్భుత కార్యక్రమాలు ట్రిపుల్ తలాక్ ఆర్టికల్ 370 రద్దు నూతన జీఎస్టీ చట్టం, మహిళలకు 30% రిజర్వేషన్లు తీసుకురావడం దేశంలో ఒక గొప్ప మార్పును తీసుకొచ్చిందన్నారు. ట్రిపుల్ తలాక్ చట్టాన్ని రద్దు చేసినప్పుడు ముస్లిం మహిళలంతా స్వాగతించారని ఆయన అన్నారు. హిందువులకు ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలంటే మరొకసారి కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావాలని ఆయన అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన అప్పటి నుంచి ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం విదేశీ వస్తువులను అభివృద్ధి చేసిందని, బీజేపీ స్వదేశీ ఉత్పత్తులకు మద్దతు తెలిపిందని అన్నారు. నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన వెంటనే చిన్న పిల్లలు ఆడుకునే బొమ్మల నుంచి చంద్రాయన్ పైకి వెళ్లే పరికరాల వరకు స్వదేశీ పరికరాలే వాడారని, స్వదేశీ వస్తువులకు ఉత్పత్తికి పెద్దపీట వేశారని ఆయన అన్నారు. నరేంద్ర మోడీని మరోసారి అధికారంలో కూర్చోబెట్టడానికి తెలంగాణ ప్రజల సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆర్టికల్ 370 రద్దు చేయడంతో పాటు ఉగ్రవాదాన్ని జిహాద్ను పెంచి పోషిస్తుందని ఆయన ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ కు వస్తే ఒకటి రెండు పార్లమెంటు స్థానాలు వస్తాయని, కాంగ్రెస్ కు బిఆర్ఎస్ బీ టీమని, బీ టీంకు ఒక్క పార్లమెంటు సీటు కూడా దక్కదని ఆయన అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి అసాధ్యమైన హామీలు మానిఫెస్టోను ప్రజల ముందు పెట్టి అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చినటువంటి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని అన్నారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో రుణమాఫీ చేస్తానన్నాడు, కానీ నేటికీ ఎలాంటి రుణమాఫీ జరగలేదని అన్నారు. రైతులకు ఏటా ఎకరానికి 15000, కౌలు రైతులకు 12,000 ఇస్తామన్నమాట ఉత్తదేనని తేలిపోయిందని తెలిపారు. అధికారంలోకి రాకముందు రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలో పార్టీ ఫిరాయింపులు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు కఠినంగా చేస్తామని చెప్పినా ఆయన తుక్కుగూడ కాంగ్రెస్ జన జాతరలో టిఆర్ఎస్ పార్టీలో గెలిచిన వారిని కాంగ్రెస్ లోకి కండువా వేసి ఆహ్వానించిన రాహుల్ గాంధీకి సిగ్గుండాలని ఆయన అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులు చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ కె ఎస్ రత్నం, నియోజకవర్గం స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.